ప్రజాశక్తి

సోమవారం 29 మే 2023 — 8 పేజీలు

ఎన్‌టిఆర్ — కృష్ణా

'ఉపాధి'కి గండం !

- తగ్గిపోతున్న జాబ్‌కార్డులు
- కూలీలకు సౌకర్యాలు మృగ్యం
- ఉపాధి హామీ చట్టం పరిరక్షణకు నేడు సామూహిక రాయభారం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలతో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నానాటికీ నిర్వీర్యమవుతోంది. గ్రామీణ ప్రాంత ప్రజల ఉపాధి కోసం తెచ్చిన ఈ చట్టం అమలుకు ఏటేటా నిధులు పెంచాల్సిన కేంద్రప్రభుత్వం తగ్గించేస్తుండటం ఆందోళన కల్గిస్తోంది. ఈ చట్టం నిర్వీర్యమైతే గ్రామీణ పేదలు పనుల్లేక పస్తులతో ఆత్మహత్యలు చేసుకోవాల్సిన దుస్థితి పరిస్థితులు నెలకొంటాయి. ఉపాధి చట్టం పరిరక్షణ కోసం ఎపి వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయాల ఎదుట సామూహిక రాయభార కార్యక్రమాలకు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. వ్యకాస, సిఐటియు, ఇతర ప్రజా సంఘాల నాయకులు ఇప్పటికే జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో ఉపాధి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా చూశారు. పనిప్రదేశంలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. డిమాండ్ల సాధన కోసం సోమవారం ఆందోళనకు ప్రజా సంఘాలు సంఘీభావంగా పాల్గొనపోతున్నాయి. ఉపాధి కూలీలు కదం తొక్కనున్నారు.

వ్యవసాయంలో యాంత్రీకరణ పెరిగిపోతోంది. వ్యవసాయ భూములు చెరువులుగా మారిపోతున్నాయి. ఆక్వా సాగు విస్తరించడం తదితరాలు జిల్లాలో వ్యవసాయ కార్మికుల ఉపాధికి గండి కొడుతున్నాయి. ఈ పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాల్లోని (మిగతా 6లో)

సామూహిక రాయభారాన్ని జయప్రదం చేయాలి

వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.రఘు

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం అమలుకు నిధులను పెంచాలి. గతంలో మాదిరిగా పనిప్రదేశాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సివుంది. కేంద్ర ప్రభుత్వం తాజాగా టెంటు, మజ్జిగ,త్రాగునీరు, ఫస్ట్ ఎయిడ్ కిట్లు, ప్రమాద బీమా వంటి సౌకర్యాలను నిలిపేయటంతో కూలీలు నానా ఇబ్బందులు పడుతున్నారు. రెండు పూటలా పని చేయాలని నిబంధనలు, ఆన్లైన్ మస్తరు విధానంతో యాప్‌లు ఓపెన్ కాకపోవటంతో కూలీలు ఇబ్బందులు పడుతున్నారు. కొన్నిచోట్ల సిగ్నల్ సమస్యతో కూలీలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో రూ.30 వేల కోట్లు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కోత విధించింది. భవిష్యత్తులో ఉపాధి పథకాన్ని ఎత్తేసే అవకాశాలు ఉన్నాయి. ఐక్యంగా ఉద్యమిస్తేనే ఉపాధి చట్టాన్ని కాపాడుకోగలం.

యుపిఎస్‌సి పరీక్ష ప్రశాంతం

పేపర్-1కు 6,378, పేపర్-2కు 6,320 మంది హాజరు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే సివిల్ సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష ఎన్‌టిఆర్ జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా జరిగింది. నగరంలోని సిద్ధార్థ మహిళ కళాశాల, బిషప్ అజయర్య జూనియర్ కళాశాల, పిబి సిద్ధార్థ ఆర్ట్స్ కళాశాల, కెబిఎన్ కళాశాల పరీక్షా కేంద్రాలను ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎన్.ఢిల్లీరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేపర్-1కు 12,358 మంది అభ్యర్థులకు 6,378, పేపర్-2కు 12,358 మంది అభ్యర్థులకు 6,320 మంది, 58 మంది వికలాంగులకు 25 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. జిల్లాలో 29 పరీక్షా కేంద్రాల్లో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కంట్రోల్ రూమ్ ద్వారా పరీక్ష నిర్వహణను పర్యవేక్షించామన్నారు. 1,332 మంది ఇన్విజిలేటర్లు, 29 మంది వెన్యూ సూపర్వైజర్లు, 85 మంది అసిస్టెంట్ సూపర్వైజర్లు సమన్వయంతో పరీక్షలను విజయవంతంగా నిర్వహించారన్నారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించామన్నారు. పరీక్షల ఓవరాల్ ఇన్స్పెక్టింగ్ అధికారిగా జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్, కస్టోడియన్ అధికారిగా వ్యవహరించిన డిఆర్వో కె.మోహన్‌కుమార్, పరీక్షల నిర్వహణను ఎప్పటికప్పుడు కంట్రోల్ రూమ్ ద్వారా డిప్యూటీ తహశీల్దార్ మధుబాబు పర్యవేక్షించారు. సిద్ధార్థ మహిళా కళాశాల, నలంద విద్యానికేతన్, ఎన్.ఎస్.ఎమ్.స్కూల్, పటమట కె.బి.సి.జెడ్పీ హైస్కూల్లోని పరీక్ష కేంద్రాలను జాయింట్ కలెక్టర్ పి.సంపత్ కుమార్ పరిశీలించారు.

పరీక్షా కేంద్రాలను పరిశీలిస్తున్న కలెక్టర్ ఢిల్లీరావు

ధర్నాలో మాట్లాడుతున్న యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఉమామహేశ్వరరావు

మాన్యువల్‌గానే ఉద్యోగోన్నతులు చేపట్టాలి

మచిలీపట్నం కలెక్టరేట్ ఎదుట ఫ్యాప్టో ధర్నా

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

ఉపాధ్యాయుల ఉద్యోగోన్నతులు మాన్యువల్‌గా చేపట్టాలని డిమాండ్‌చేస్తూ ఫ్యాప్టో ఉమ్మడికృష్ణాజిల్లా శాఖ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ఎదుట ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో కృష్ణాజిల్లా చైర్మన్ బి.లంకేష్ మాట్లాడుతూ ఉద్యోగోన్నతులు తప్పకుండా మన్యూవల్ విధానంలోనే జరపాలనీ, బదిలీలకు అన్ని ఖాళీలు ప్రదర్శించాలని కోరారు. లేని పక్షంలో రాష్ట్రవాప్తంగా నిరసనను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఫ్యాప్టో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.బి.రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం జారీచేసిన జీవో 47లోని అసంబద్ధ అంశాలను సవరించాలని డిమాండ్ చేశారు. ఫ్యాప్టో ఎన్‌టిఆర్ జిల్లా చైర్మన్ సయ్యద్ ఖాసీం మాట్లాడుతూ ఉద్యోగోన్నతుల్లో ఖాళీలను బ్లాక్ చేయకుండా అన్నింటినీ ప్రదర్శించాలని డిమాండ్‌చేశారు. యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎ.ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ బదిలీల్లో సరైన విధానం లేక, ప్రభుత్వంపై విశ్వసనీయత లేక చాలా మంది ఉద్యోగోన్నతులను నిరాకరిస్తున్నారన్నారు. ఎస్‌టియు రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి ఎన్ వి ప్రసాద్, ఎపి టి ఎఫ్ (257) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగ సోమేశ్వరమ్మ, ఎపి టి ఎఫ్ (1938) రాష్ట్ర కార్యదర్శి తమ్ము నాగరాజు, ఫ్యాప్టో కృష్ణాజిల్లా (మిగతా 6లో)

అభివృద్ధి ప్రాజెక్టులకు భూముల సేకరణ

- 100 గ్రామాల్లో సరిహద్దు రాళ్లు
- పారదర్శకంగా బదిలీలు
- కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

రాష్ట్రప్రభుత్వం ద్వారా అభివృద్ధి ప్రాజెక్టులకు అవసరమైన భూములు సేకరిస్తున్నామని కృష్ణాజిల్లా రెవెన్యూ అధికారి (డిఆర్ఒ) ఎం.వెంకటేశ్వర్లు తెలిపారు. జాతీయ రహదారుల అభివృద్ధికి జాతీయ రహదారితో పోర్టు అనుసంధాన రహదారి, రైల్వే లైన్ల నిర్మాణానికి భూముల సేకరణకు నోటిఫికేషన్ పూర్తయ్యిందన్నారు. జగనన్న భూ హక్కు-భూ రక్ష పథకంలో భాగంగా 100 గ్రామాల్లో సరిహద్దు రాళ్ళను పాతామన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు ఉద్యోగ బదిలీల్లో పారదర్శకత పాటిస్తున్నట్లు ప్రజాశక్తికి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వివరించారు.

ప్రశ్న: సాగుదారులకు పట్టాల పంపిణీపై ముఖ్యమంత్రి హామీ అమలుకు కృషి జరుగుతోందా?

జవాబు: బందరు మండలంలోని 12 గ్రామాల్లో 12, 615 ఎకరాలకు సంబంధించి భూ వివాదాలు పరిష్కరించి అనుభవ దారులకు పట్టాలు ఇవ్వడానికి కృషి జరుగుతోంది. దీనిలో భాగంగా రెవెన్యూ యంత్రాంగం ఎంజాయ్‌మెంట్ సర్వే నిర్వహిస్తోంది. నాలుగు గ్రామాల్లో పూర్తి చేసింది. మిగిలిన గ్రామాల్లోనూ సర్వే త్వరలోనే పూర్తి చేస్తారు.

తర్వాత అనుభవ దారులకు నోటీసుల ఇస్తాం. వివాద పరిష్కారానికి గ్రామ సభలు నిర్వహిస్తాం. భూమి హక్కు పత్రాలను పరిశీలించి ఎన్జైన్‌మెంట్ కమిటీ ఆమోదంతో క్షేత్రస్థాయిలో సాగుదారులకు హక్కులు కల్పించాల్సి ఉంది. మరో నాలుగు నెలల్లో ఈ ప్రక్రియ పూర్తవుతుంది.

ప్రశ్న: రహదారి ప్రాజెక్టులకు భూ సేకరణ పూర్తయిందా?

జ: ఎనిమిది రహదారి ప్రాజెక్టులకు 1,362 ఎకరాల భూములను సేకరించాం. జాతీయ రహదారి 65 మచిలీపట్నం-విజయవాడ మధ్యలో జరిగిన విస్తరణ పనులకు అవసరమైన దానిలో 99. 7 శాతం భూములు సేకరించాం. కోర్టు వివాదం ఉండటంతో కంకిపాడు వద్ద మూడు ఎకరాల సేకరించడంలో జాప్యం జరుగుతోంది. పోర్టు నిర్మాణం నేపథ్యంలో మచిలీపట్నం పరిసర గ్రామాల్లో భూ సేకరణకు నోటిఫికేషన్ ఇవ్వడం పూర్తయ్యింది. ధర విషయమై భూ యజమానులతో చర్చలు జరుగాయి. త్వరలోనే తుది నోటిఫికేషన్ ఇస్తాం.

ప్రశ్న: గన్నవరం ఎయిర్‌పోర్టుకు భూములిచ్చిన రైతులకు కౌలు చెల్లించారా?

జ: గన్నవరంలో ఎయిర్‌పోర్టుకు 555 ఎకరాలు సేకరించారు. దీనికి సంబంధించి కౌలు చెల్లించాల్సి ఉంది. నివేదికను ప్రభుత్వానికి పంపాం. త్వరలోనే నిధులు విడుదలవుతాయి.

ప్రశ్న: భూముల రీ సర్వే ప్రక్రియ ఎలా జరుగుతోంది. ?

జ: జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా మొదటి విడతలో జిల్లాలో 100 గ్రామాల్లో రీ సర్వే పూర్తయ్యింది. ఈ గ్రామాల్లో సరిహద్దు రాళ్ళు పాతడమూ పూర్తయ్యింది. రైతుల వ్యవసాయ భూములకు సరిహద్దుల్లోనూ, రెండు గ్రామాల (మిగతా 6లో)

హజ్ యాత్రికులకు అదనపు సాయం : సామినేని

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పవిత్రమైన హజ్ యాత్రకు వెళ్లే ముస్లింలకు అదనపు భారం పడకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ముస్లిం మైనార్టీల హజ్ యాత్రకు అదనపు సాయం అందిస్తున్నారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో హజ్ యాత్రకు వెళ్లే 13 మంది ముస్లిం సోదరులను జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ఇప్పటి వరకూ రాష్ట్రం నుంచి హజ్ యాత్రకు వెళ్లాలంటే హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాల నుంచి వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. దానికి భిన్నంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆలోచన చేసి మన రాష్ట్రం నుంచి హజ్‌కు పంపేందుకు కేంద్ర ప్రభుత్వం తో అనేక దఫాలుగా చర్యలు జరిపి మొట్టమొదటిసారిగా రాష్ట్రం నుండి ముస్లిం సోదరులు హజ్ యాత్రకు గన్నవరం ఎయిర్ పోర్టు నుండి మక్కా యాత్రకు శ్రీకారం చుట్టారని తెలిపారు. అంతేకాకుండా హజ్ యాత్రకు వెళ్లే ముస్లిం సోదరులపై అదనపు భారం పడకుండా ఒక్కొక్కరికి 80 వేల రూపాయల సహాయాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని తెలిపారు. మొత్తంగా 14.15 కోట్లు విడుదల చేసి ముస్లిం సోదరుల పక్షపాతిగా మరొకసారి నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో కేడిసిసి బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ వైస్ చైర్మన్ హఫీజున్నిసా ఫిరోజ్ ఖాన్, మంగోల్లు గ్రామ నాయకులు అన్నేపాక నరసింహారావు, జామియా మజీద్ కమిటీ ప్రెసిడెంట్ జలీల్, కమిటీ సభ్యులు సయ్యద్ అలీ, అల్లా బక్షు, రహమతుల్లా, హబీబ్, మీసార్, సుభాని, సైదా తదితరు ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కారు అదుపుతప్పి బోల్తా

ప్రజాశక్తి-వత్సవాయి : కారు అదుపుతప్పి బోల్తా తాగగొట్టిన సంఘటన శనివారం తెల్లవారుజాము చోటుచేసుకుంది. సేకరించిన సమాచారం మేరకు జగ్గయ్యపేటకు చెందిన ఒక కుటుంబ సభ్యులు పెనుగంచిప్రోలు లో జరిగిన వివాహ కార్యక్రమానికి హాజరై తిరిగి వెళ్తున్న సమయంలో కారు అదుపు తప్పి బాల్తా కొట్టింది. చిల్లకల్లు- వైరా రహదారిపై గ్రామ శివారులో ఈ సంఘటన జరిగింది. అనంతరం కారును క్రేన్ సహాయంతో తొలగించారు. ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదు.

ఐరిష్ పరికరాలు అందజేత

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : లబ్ధిదారులకు మెరుగైన సేవలందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అన్నిచర్యలు తీసకుంటుందని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను పేర్కొన్నారు. పట్టణంలోని ఉదయభాన స్వగహంలో జగ్గయ్యపేట నియోజకవర్గ వ్యాప్తంగా ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులు అందజేస్తున్న 64 రేషన్ వెహికల్స్ సిబ్బందికి ఆర్డిఓ రవీంద్ర బాబుతో కలిసి ఆదివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను ఐరిష్ పరికరాలను అందజేశారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులు అందజేస్తున్నరని, అయితే కొందరికి వేలిముద్రలు పడకపోవడంతో రేషన్ తీసుకునేందుకు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ప్రభుత్వం దష్టికి అధికారులు తీసుకురావడంతో ఐరిష్ పరికరాలను సిద్ధం చేసి అందివ్వడం జరిగిందని దీని ద్వారా వేలిముద్ర పడకపోతే ఐరిష్ ద్వారా లేదా ఆధార్ ధ్రువీకరణ ద్వారా రేషన్ సరుకులు ఇవ్వడానికి సులువుగా ఉంటుందని తెలిపారు. ఎమ్మార్వోలు నాగరాజు, వైకుంఠ రావు, పిడిఎస్ డి టి మానస పాల్గొన్నారు.

చిన్నారులకు అభినందనలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని నెహ్రూ చౌక్ జామియా మజీద్ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 210 మంది ముస్లిం విద్యార్థులకు ఉచితంగా ఉర్దూ సమ్మర్ క్లాస్ లు నిర్వహించారు. ఈ క్లాసుల్లో ప్రతిభకనబరిచిన రిహాన్, షాహిద్, సాజిదా, సన, రుక్షాన లను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను మెమెంటోలు అందజేసి చిన్నారులను అభినందించారు.

రుతుస్రావ పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ మహిళ సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ రుతుస్రావ పరిశుభ్రతపై ఆదివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలకు ఉన్న అపోహలను పోగొట్టి కౌమార బాలికలను భాగస్వాములు చేసి వారితో ర్యాలీ నిర్వహించి సాంస్కతిక కార్యక్రమాలు చేసి వారిలో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏరియా హాస్పిటల్ గైనకాలజిస్ట్ డాక్టర్ ఎం సౌమ్య మహిళలకు రుతుస్రావా సమయంలో ప్రతి మహిళ శుభ్రత పాటించాలని, అలాగే ఆ సమయంలో మెత్తని గుడ్డలు, ప్యాడ్స్, నాప్కిన్స్ వంటివి వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌమార బాలికలకు సానిటరీ ఫ్యాట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆశ వర్కర్లు, ఆర్పీలు, డ్వాక్రా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి -నందిగామ : నందిగామ పట్టణంలోని పెద్ద మసీదు ఎదురుగా అరబ్బీ మదర్సా ఆవరణలో శనివారం రాత్రి నిర్వహించిన జల్సయే దస్తార్ బందీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు పాల్గొన్నారు . అనంతరం మదర్సా మదీనతుల్ ఉలూమ్ ఖ్వాజా గరీబ్ నవాజ్ లో హాఫీజ్ శిక్షణ పూర్తి చేసుకున్న ముస్లిం విద్యార్థులకు సర్టిఫికెట్లను నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, జామ మసీద్ ముతవల్లి ఖాజా మొహిద్దిన్, హజరత్ సయ్యద్ కలీముల్లా షా హుసైని పాల్గొన్నారు .

విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ అందజేత

ప్రజాశక్తి-వన్‌టౌన్ : విశ్వకర్మ నాలెడ్జ్ సెంటర్ 7వ వార్షికోత్సవం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఆదివారం విశ్వకర్మ నేషనల్ సమ్మిట్, విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నలుమూలల విస్తరించి ఉన్న విశ్వబ్రాహ్మణ జాతీయలే కాకుండా ఎనిమిది రాష్ట్రాల విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు హాజరయ్యారు. విద్య వైద్య సాంస్కతిక వైదిక ఆగమ శిల్ప పంచ శిల్ప మొదలగు రంగాల్లో అసమాన ప్రతిభను చూపుతున్న 80 మంది విశ్వబ్రాహ్మణులకు విశ్వకర్మ లెజెండరీ అవార్డ్స్ అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నందికొండ పీఠాధిపతులు శ్రీకాంతేంద్ర స్వామి, ఎంఎల్ఏలు మాల్లాది విష్ణు, వెల్లంపల్లి శ్రీనివాస్, తమిళనాడు నుండి శక్తి పొఖర్ దాసన్ స్వామి, విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ తోలేటి శ్రీకాంత్, పాల్గొన్నారు.

ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు



కంచికచర్లలో...

వీరులపాడులో...

భవానీపురంలో...

ప్రజాశక్తి కంచికచర్ల : టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఆదివారం కంచికచర్ల లో ఘనంగా నిర్వహించారు. మండల టిడిపి ఆధ్వర్యంలో స్థానిక టిడిపి కార్యాలయంలో పలువురు నాయకులు ఎన్టీఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. స్తానిక చెవిటికల్లు రోడ్డు సమీపంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, ఏఎంసీ మాజీ ఛైర్మన్ నన్నపనేని లక్ష్మీనారాయణ తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి అల్లడి కోటేశ్వరరావు, మాజీ ఎంపిటిసి రొంపిచర్ల శ్యాం, నాయకులు గుత్తా రత్నం, ఓంకార్, వేమా వెంకట్రావు, అన్నదాత రామకష్ణ, తాడపనేని లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు. మండలంలోని పరిటాల గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహానికి మండల టిడిపి అధ్యక్షుడు కోగంటి బాబు, నాయకులు మాగంటి బాబు, పుల్లారావు, తంగిరాల పద్మ, వీరాస్వామి తదితరులు పూల మాలలు వేసి నివాళులర్పింఛారు. చెవిటికల్లు, గని ఆత్కూరు, మోగులూరు, గొట్టుముక్కల, పేరకలపాడు, కీసర, మున్నలూరు, తదితర గ్రామాల్లో ఎన్టీఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. **ప్రజాశక్తి-వీరులపాడు** : వీరులపాడు మండలం వెల్లంకి గ్రామంలో జరిగిన వేడుకల్లో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యర్రం రెడ్డి వెంకటేశ్వరరావు (పెద్దబ్బాయి) ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి అనంతరం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామంలో ఎన్టీఆర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత సభ్యులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. వీరులపాడు మండలం పెద్దాపురం గ్రామంలో జిల్లా తెలుగు రైతు ఉపాధ్యక్షుడు దాములూరు మధుసూదన్ రావు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ మాజీ ఛైర్మన్ లక్ష్మీనారాయణ, ఏఎంసీ మ జీ ఉపాధ్యక్షుడు పసుపులేటి పుల్లారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బలుసుపాటి బాబురావు, సొసైటీ మాజీ అధ్యక్షుడు బొజ్జ రమేష్ పాల్గొన్నారు. ముందుగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. **ప్రజాశక్తి-జగ్గయ్యపేట** : పట్టణంలోని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో గల నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, శ్రీరాం సాయి ప్రసాద్, మేక వెంకటేశ్వర్లు, కన్నెబోయిన రామలక్ష్మి, మైనేని రాధా, కొత్త మాసు రామారావు, గట్టిడి ప్రసాద్, గుండ్ల కష్ణారావు, మాడుగుల సురేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం** : మూలపాడులో ఎన్టీఆర్ విగ్రహానికి . టిడిపి నాయకులు పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఉత్సవాల్లో పాల్గొన్నారు ఈ. కార్యక్రమంలో సీనియర్ పార్టీ నాయకులు గంజి నరసింహారావు ను ఘనంగా సత్కరించారు. ఇందులో సీనియర్ నాయకులు గరికిపాటి శ్రీనివాసరావు, గరికపాటి శివ, బేవర్స్ శ్రీనివాసరావు, మూరకొండ నాగేశ్వరరావు, గంజి ఏసుబాబు, బొకినాల బెనర్జీ, కొత్తపల్లి ప్రకాష్ పాల్గొన్నారు.

మహానాడుకు తరలిన నాయకులు : ఇబ్రహీంపట్నం నుండి రాజమహేంద్రవరంలో జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి వేడుకలకు నాయకుల తరలివెళ్లారు. తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు కొత్తపల్లి ప్రకాష్, తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ కార్యనిర్వహ కార్యదర్శి బొక్కినల కోటేశ్వరరావు, తెలుగుదేశం పార్టీ మైలవరం నియోజకవర్గం ఎస్సీ సెల్ సోషల్ మీడియా కన్వీనర్ వేల్పుల దేవయ్య తరలివెళ్లారు. **ప్రజాశక్తి-విజయవాడరూరల్** : విజయవాడ రూరల్ మండలం నున్నలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించారు. తెలుగు యువత మండల అధ్యక్షుడు గంపా శ్రీనివాస్ యాదవ్, టిడిపి గ్రామ అధ్యక్షుడు కలకోటి శ్రీనివాస్ రెడ్డి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బేతపూడి ముత్తయ్య, ఆరేపల్లి ఆంజనేయులు, ఈడే పోతురాజు, శ్రీనివాస్ రెడ్డి, తెలుగు యువత నాయకుడు ఆరేపల్లి తరుణ్‌తదితరులు పాల్గొన్నారు **ప్రజాశక్తి -నందిగామ** :నందిగామ నగర పంచాయతీ పరిధిలోని మూడో వార్డులో వార్డు ఇన్చార్జి, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ ఇమామ్ జానీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ అధ్యక్షులు తెలుగు ప్రజల ఆరాధ్య దైవం డాక్టర్ నందమూరి తారక రామారావు శతజయింతి ఉత్సవాలను నిర్వహించారు. దీనిని పురస్కరించుకొని వార్డు అధ్యక్షులు షేక్ హనీఫ్, 97, 98 బూత్ కన్వీనర్లు షేక్ రహీం, చింతల నరసింహారావు తదితర దేశం పార్టీ నాయకులు కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు.

మహానాడుకు తరలిన నేతలు : రాజమహేంద్రవరంలో మహానాడు సందర్భంగా ఆదివారం తెల్లవారుజామున నందిగామ మండలం కంచెల గ్రామం నుండి రాజమండ్రి ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలుకు భారీగా బయలుదేరారు. ఈ మహానాడుకు బయలుదేరి వెళ్ళిన బందములో నందిగామ మండల తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ వీరంకి వీరాస్వామిన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహానాడు వేదికపై ఎన్టీఆర్‌కు నివాళులు : రాజమహేంద్రవరం మహానాడు వేడుకలలో నందిగామ ప్రాంతానికి చెందిన టిడిపి శ్రేణులు వేదికపై ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. ఆ రోజుల్లో ఎన్టీఆర్ ఉపయోగించిన ప్రచార రథాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ శాఖమూరి స్వర్ణలత, మాజీ ఎంపీపీ మన్నే కళావతి, విజయవాడ పార్లమెంట్ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ కరీముల్లా, సీనియర్ నాయకులు కోవెలమూడి సురేష్ కుమార్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-భవానీపురం** : 42వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ప్రదాన కార్యదర్శి సీతాచంద్రశేకర్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయం సెంటర్లో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. స్వీట్స్, మజ్జిగ పంపిణీ చేశారు. డివిజన్ పార్టీ అధ్యక్షురాలు రమణి, పశ్చిమ నియోజకవర్గం ఉపాధ్యక్షులు నెలకుర్తి వెంకట్రావు, తెలుగుమహిళా కార్యదర్శి అందే మేరి, తెలుగు యువత అధ్యక్షులు బత్తుల కాశీ విశ్వనాధ్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ కు నివాళులర్పించిన వైసిపి ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రావు

ప్రజాశక్తి-నందిగామ : నందిగామలో నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఎన్టీఆర్ రోడ్ లో గల ఆయన విగ్రహానికి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జగన్ మోహన్ రావు మాట్లాడుతూ విశ్వవిఖ్యాత, నటసార్వభౌముడిగా తెలుగు ప్రజల హదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఆంధ్ర రాష్ట్ర రాజకీయాల్లో, కళాకారుడిగా సినీ నటనలో నందమూరి తారక రాముని వైభవం అత్యంత విశిష్ట మైనదని చెప్పారు. మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, చిరుమామిళ్ల చిన్ని, సొసైటీ చైర్మన్ రాయల జానకిరామయ్య, కోమటి రవికుమార్ పాల్గొన్నారు.

502 మంది రోగులకు వైద్య సేవలు

ప్రజాశక్తి-ఘంటసాల : ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా రోటరీక్లబ్ ఆఫ్ విజయవాడ, ఎన్టీఆర్ అభిమానులచే ఘంటసాలలోని మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్లో నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, ఎన్టీఆర్ జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ సమరం, రోటరీక్లబ్ ప్రతినిధులు, టిడిపి నేతల కలసి వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. డయాబెటిక్, జనరల్ విభాగం, కంటి, ఆర్థోపెడిక్, రక్త పరీక్షలు, బిపి, షుగర్, ఇసిజి, గుండె సంబంధిత వ్యాధులు, వివిధ విభాగాలకు సంబంధించిన వైద్య నిపుణులు 502 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను అందజేశారు. విజయవాడ ఏజీఆర్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ నాగేశ్వరరావు, వాసవి నర్సింగ్ హోమ్ వైద్యులు డాక్టర్ సమరం, శ్రీకర్ హాస్పటల్స్ ఆర్థోపెడిక్ వైద్యులు డా.గురునాథ రెడ్డి, విన్ విజన్ కంటి ఆసుపత్రి వైద్యులు స్వరూప్, రోటరీ క్లబ్ ఉయ్యూరు ఐ హాస్పటల్, ఆయుష్ హాస్పటల్స్ వైద్యులు ఎన్.శ్రీకాంత్ (జనరల్ విభాగం), ఆంధ్రా హాస్పటల్ వైద్యులు డా.రమేష్ (గుండె వైద్య నిపుణులు), ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ విజయవాడ వారిచే రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందజేశారు. రోటరీక్లబ్ ఆఫ్ విజయవాడ అధ్యక్షులు నాగరాజు, డైరెక్టర్ మాల్పూరి రాంగోపాల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం జరుగగా, ఘంటసాల గ్రామ ఉపసర్పంచ్, టిడిపి యువ నాయకులు అయినపూడి భానుప్రకాష్ వైద్య బృందానికి, రోగులకు అవసరమైన ఏర్పాట్లను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ మాజీ ఉపాధ్యక్షులు గొర్రెపాటి వెంకట రామకృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు బండి పరాత్పరరావు, సర్పంచ్ బి.వెంకటేశ్వరమ్మ, టిడిపి నేతలు గుత్తికొండ వరప్రసాద్, పరిశే చలపతి, జి.శ్రీనివాస్, షామియానా బాషా, సోలే శ్రీను, దిరిశం సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న బుద్ధప్రసాద్

గంగానమ్మ జాతర మహోత్సవం



ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : గత ఐదు రోజులుగా మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో జరుగుతున్న గంగానమ్మ జాతర మహోత్సవాలలో ఆదివారం కృష్ణా జిల్లా జడ్పీ చైర్పర్సన్ ఉప్పల హారిక రాము దంపతులు పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రముఖులు పెన్నేరు ప్రభాకర్ రావు, కమిటీ సభ్యులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక ఏర్పాటు చేశారు. గ్రామంలో పెద్ద పండుగ వాతావరణం నెలకొంది. ప్రతి ఇంట్లో ప్రత్యేక పూజలు నిర్వహించి బంధువులను ఆహ్వానించుకుని విందును ఏర్పాటు చేసుకున్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలంలో రెండు రోజుల క్రితం భారీ ఈదురు గాలులతో కూడిన వర్షం వల్ల దాలిపర్రు ఎస్సీ కాలనీలో నివాసముండే కర్రా కోటి నాగులు - లక్ష్మి దంపతుల గృహంపై ఉన్న రేకులు ఎగిరిపోయి గృహోపకరణాలు, విద్యుత్ సామాగ్రి పూర్తిగా ధ్వంసమయ్యాయి. వ్యవసాయ కూలీలుగా జీవనం సాగించుకునే వారి పరిస్థితి దయనీయంగా ఉండటంతో గ్రామస్తులు కొంతమంది కలిసి రూ.19416లు సమకూర్చగా, ప్రముఖ రాజకీయ నాయకులు పరుచూరి సుభాష్ చంద్ర బోస్ మరో రూ.10 వేల నగదును కలిపి ఆదివారం సాయంత్రం వారికి అందజేశారు. ఈ సందర్భంగా పరుచూరి సుభాష్ చంద్రబోస్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారికి సాయమందించటంతో గ్రామస్తులు బాధ్యతాయుతంగా వ్యవహరించటం అభినందనీయమన్నారు. తోటి వారికి సాయమందించటం మనందరి బాధ్యత అన్నారు. బాధితులు శాశ్వత గృహనిర్మాణం చేపడితే తనవంతు ఆర్థిక సహకారం అందిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చిర్ల రామకృష్ణ, వీరాబత్తిన రామకృష్ణ, బూసి అఖిల్, చిన్నం ఆంజనేయులు, గోవాడ కిషోర్, బలుసుపల్లి ఆంజనేయులు, గోవాడ కిషోర్, బలుసుపల్లి వెంకటేష్, కనిగంటి శ్రీనివాసరావు, గోవాడ కర్ణుడు, పాల్గొన్నారు. అనంతరం బాధితులు ఆర్థిక సాయమందించిన గ్రామస్తులకు, పరుచూరి సుభాష్ చంద్రబోస్ కు ప్రత్యేక కతజ్ఞతలు. తెలిపారు.

ప్రతిభ కలిగిన విద్యార్థులకు అవార్డులు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : ప్రతిభకు పేదరికం అడ్డు కారాదని ప్రతిభ కలిగిన విద్యార్థి విద్యార్థినులను అవార్డులతో సన్మానించడం అభినందనీయమని మచిలీపట్నం కార్పొరేషన్ నగర డిప్యూటీ మేయర్ తంటిపూడి కవిత అన్నారు. ఆదివారం సహాయ ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సన్ స్టార్ స్కూల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులలో ప్రతిభను గుర్తించి సమాజానికి దేశానికి ఉపయోగపడే విధంగా పిల్లలను పెంచాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను కవిత కోరారు. స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పెడన మచిలీపట్నం నియోజకవర్గంలలో 10వ తరగతి ఇంటర్మీడియట్లో హైస్కూల్ కాలేజీ స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించటం అభినందనీయమని అన్నారు. సహాయ ఫౌండేషన్ అధ్యక్షులు ఉస్మాన్ భాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ లీగల్ చైర్మన్ లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 5 సంవత్సరాలలో 1000 సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వపరంగా గుర్తింపు పొందిన స్వచ్ఛంద సంస్థ సహాయ ఫౌండేషన్ ద్వారా పదో తరగతి ఇంటర్మీడియట్ లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను గుర్తించి ప్రోత్సహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ విద్యాశాఖ

అధికారి సుబ్బారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ షేక్ సలార్ దాదా,స్టార్ కళాశాల డైరెక్టర్ పేర్నేటి శ్రీరామ్,ఇంటర్మీడియట్ బోర్డ్ మాజీ ఒకేషనల్ అధికారి మట్టా రాధాకృష్ణమూర్తి, వైఎస్ఆర్సిపి నాయకుడు థామస్ నోబుల్ మాట్లాడారు. మచిలీపట్నం టౌను, రూరల్ ప్రాంతాలు ఉన్న పదో తరగతి ఇంటర్మీడియట్ విద్యాసంస్థల్లో అత్యధిక మార్కులు పొందిన 140 మంది విద్యార్థులకు సహాయ ఫౌండేషన్ సర్టిఫికెట్లు, మెమొంటోస్ అందజేసింది..ఈ కార్యక్రమంలో సహాయ ఫౌండేషన్ మీడియా విభాగం కాగిత సాంబశివరావు,స్టార్ కాలేజ్ డైరెక్టర్ స్వామి, సహాయ ఫౌండేషన్ ప్రతినిధులు రౌతుల ప్రసాద్ గూడూరు మండల సహాయ కన్వీనర్ మోటేపల్లి రత్నారావు, బట్ట దుర్గ శంకం పాల్గొన్నారు.

మట్టి ఖర్చులకు నగదు అందజేత

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : పెడన మండలం అచ్చయ్య వారి పాలెం గ్రామ కాపు రస్తులు జొన్నల వీర రాఘవయ్య మరణించడంతో ఆయన కానూరు పిఎసిఎస్ సంఘంలో లోన్ తీసుకుని వ్యాపార లావాదేవీలు ఉండడం వలన సంఘం నుండి కేడీసీసీ బ్యాంక్ సౌజన్యంతో పదివేల రూపాయలు మట్టి ఖర్చుల నిమిత్తం ఆయన భార్య అయిన లలితాంబ కు ఆదివారం అందజేశారు. కానూరు సంఘ అధ్యక్షులు, జిల్లా వైఎస్ఆర్సిపి రైతు విభాగ అధ్యక్షులు శ్రీకాకుళం నాగేశ్వరరావు (బాబు) కానూరు వైస్ ప్రెసిడెంట్ గోపు మురళి, మండలి వ్యవసాయ సలహా కమిటీ అధ్యక్షులు గణపాబత్తుల చూడామణిరావు, సీ ఈ ఓ శ్రీనివాసరావు, అచ్చియ్యవారిపాలెం గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్రికెట్ కిట్ అందిస్తున్న దృశ్యం

రక్తదాన శిబిరం

సర్టిఫికెట్ అందిస్తున్న దృశ్యం

కంకిపాడు : తెలంగాణలోని ఎన్టీఆర్ భవన్లో జరిగిన వేడుకల్లో దేవినేని ఆర్మీ లయన్, ఇంజనీర్ రావి సురేష్ బాబు ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లడ్ డొనేషన్ కార్యక్రమంలో సురేష్‌బాబు మిత్రులు ఎం. రవీంద్ర,ఎ.శ్రీనివాస్, బాలరాజిరెడ్డి రక్తదానం చేశారు. ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు,బసవ తారకం క్యాన్సర్ హాస్పిటల్ సేవలు గురించి తెలుసుకొని వారి సేవలను కొనిడారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ నిర్వహించిన అన్నదానంలో పాల్గొన్నారు. లక్ష్మణరాజు,బి ఏ నాయుడు, డాక్టర్ రవి, సి.సుధాకర్ పాల్గొన్నారు.

క్రీడలపై ఆసక్తి పెంచుకోవాలి

ప్రజాశక్తి-మోపిదేవి : భావి భారతావనికి నేటి యువత పునాదులని వేసవి సెలవుల దృష్ట్యా యువత చెడు ప్రలోభాలకు గురికాకుండా క్రీడల పట్ల ఆసక్తి పెంచుకుని ఆరోగ్యవంతమైన జీవితాన్ని నిర్మించుకోవాలని శ్రీరామ వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోట శ్యామ్ కిషోర్ నాయుడు పిలుపునిచ్చారు. మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలు లో ఈనెల 21 నుండి 40 రోజులు పాటు జరుగనున్న కృష్ణ -గుంటూరు జిల్లాల స్థాయి టెన్నిస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతున్న నేపథ్యంలో చల్లపల్లి క్రికెట్ టీం క్రీడాకారులకు తోట శ్యామ్ కిషోర్ నాయుడు క్రికెట్ కిట్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలు ఎక్కువగా ఉండటంవల్ల సాయంత్రం వేళల్లో ఆటలు ఆడుకోవాలని సూచించారు. చదువుతోపాటు ఆటల్లో కూడా రాణిస్తూ తల్లిదండ్రులకు సమాజానికి యువత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ప్రస్తుతం సమాజంలో యువత ఎక్కువగా చెడు వ్యసనాల వైపు మళ్లుతున్నారని చెడు వ్యసనాల నుంచి యువకులను ఆటల వైపు మళ్లించే సదుద్దేశంతో క్రికెట్ బ్యాట్లు, బాల్స్, వికెట్లతో కూడిన కిట్లను యువతకు అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటివరకు అవనిగడ్డ నియోజకవర్గంలో చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి, అవనిగడ్డ మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన క్రీడాకారులకు క్రికెట్ కిట్లను అందజేసినట్లు వివరించారు. తమ జట్టుకు క్రికెట్ కిట్లను అందించి ప్రోత్సహిస్తున్న శ్యామ్ కిషోర్ నాయుడుకు చల్లపల్లి సద్దాం టీం కెప్టెన్ సద్దాం తన జట్టు తరపున కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదప్రోలు క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు హరి, ధార్మిక సేవకులు రేమాల శ్రీనివాసరావు, అడపా రవి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ప్రజాశక్తి-గన్నవరం(ఉంగుటూరు) : మండల కేంద్రమైన ఉంగుటూరు జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఉత్సాహంగా జరిగింది. 2012-13 విద్యా సంవత్సరంలో ఉంగుటూరు హైస్కూల్లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులంతా ఆదివారం కలసి ఆత్మీ సమ్మేళనం జరుపుకున్నారు. పదేళ్ళ తరువాత తమ సేహ్నితులను కలుసుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీ పకలరింపులు, ఆలింగనాలు,కరచాలనాలతో, గురువులకు నమస్కారాలతో ఆ ప్రాంగణం లో పూర్వ విద్యార్థులు ఉత్సాహం, ఉల్లాసంగా గడిపారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన ఉ పాధ్యాయినీ, ఉపాధ్యాయులను దుశ్శాలువాలు, పుష్పగుచ్ఛాలు, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. అనంతరం జరిగిన సభలో నాటిప్రధానోపాధ్యాయురాలు బి.జి. మార్గరేట్ మాట్లాడుతూ సమాజంలో విలువలతో కూడిన జీవనం కొనసాగిస్తూ కన్నతల్లిదండ్రులు, చదువు చెప్పిన గురువులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. ఎస్. నాగేశ్వరరావు మాస్టారు మాట్లాడుతూ జీవితంలో స్థిరపడిన వారు మీ తోటి వారికి సహకారం అందించి వారిని కూడా ఉన్నత స్థితికితోటి వారికి సహకారం అందించి వారిని కూడా ఉన్నత స్థితికి తీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో 2012-13 నాటి ఉ పాధ్యాయులు నాగేశ్వరరావు, అశోక్, రాజశేఖర్, చంద్రశేఖర్, ఉ పాధ్యాయినీలు శైలజ, పూర్వ విద్యార్థులు అధిక సంఖ్యలో. పాల్గొన్నారు.అనంతరం విద్యార్థులు ఆట, పాటలతో సరదాగా తన చిన్ననాటి మిత్రులతో ఆనందంగా గడిపారు. ప్రజాశక్తి-ఉయ్యూరు : స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళ నం ఆనందోత్సాహాలతో నిర్వహించారు. 2000- 2001 సంవత్సరం పదవ తరగతి బ్యా చ్ విద్యార్థులు కలుసుకుని పాతజ్ఞాపకాలు గుర్తుచేసుకుంటూ సందడి చేశారు. ఈసం దర్భంగా విద్యనేర్పిన ఉపాధ్యాయులు కోటేశ్వరరావు, హుస్సేన్, సుబ్రమణ్యం, రాజు, భాగ్యలక్ష్మిలను ఘనంగా సత్కరించి గురుభక్తి చాటుకున్నారు. ఒకరి కొకరు యోగ క్షేమలు తెలుసుకుంటూ సందడిచేశారు.

ఉంగుటూరు మండలంలో జరిగిన కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులను సన్మానిస్తున్న విద్యార్థులు

ఉయ్యూరులో...

ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని గాయత్రి సేవా సంఘం ఆధ్వర్యంలో గాయత్రి సేవా సంఘం కళ్యాణ మండపం నందు ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో మొత్తం 25 మందికి వైద్య సేవలు అందించారు. బిపి, షుగర్, మహిళలకు సంబంధించిన అన్ని వ్యాధులు, కంటి పరీక్షలు నిర్వహించారు. 100 రూపాయలతో నెలకు సరిపడ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బారవి, డాక్టర్ పిల్లలమర్రి సుబ్బారావు, డాక్టర్ శ్రీలక్ష్మి, సిపిఎం పార్టీ పట్టణ, మండల కార్యదర్శి సోమోజు నాగమణి, చింతలపాటి వాసు ఈ వి జగన్నాథ రావు, యలమంచిలి రాఘవ పాల్గొన్నారు.

ఎండ తీవ్రతకు నిర్మానుష్యంగా ఉన్న ప్రధాన రహదారి

భానుడి భగభగలు

ప్రజాశక్తి- కంచికచర్ల : రోహిణి కార్తె కావటంతో నాలుగు రోజులుగా ఎన్టీఆర్ జిల్లాలో భానుడి ఎండ తీవ్రతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. ఎండ తీవ్రతకు తోడు వడగాల్పులు వీస్తున్నాయి. ఉదయం 7 గంటల నుండి ఎండ తీవ్రత తోపాటు వెచ్చటి వేడి గాలి వీస్తోంది. ప్రతి గంటకు వడ పెరుగుతుంది. మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు వేడితో పాటు తీవ్ర ఉక్కపోతకు జనం అల్లాడిపోతున్నారు. ఈ సమయంలో బయటకు రావటానికి భయపడుతున్నారు. మధ్యాహ్నం సమయంలో కంచికచర్ల, నందిగామ, మైలవరం, విజయవాడ, జగ్గయ్యపేట తదితర పట్టణాల్లో జనం బయటకు రాకపోవటంతో ప్రధాన రహదారులు నిర్మానుష్యంగా మారాయి. ఉక్కపోతకు జనం ఇళ్ళల్లో కూడా ఉండలేకపోతున్నారు. పిల్లలు, వద్ధులు ఇళ్ళల్లో ఉండలేక అల్లాడి పోతున్నారు. ఫ్యాన్ వేసినా వెచ్చటి వడ వస్తోంది. ఎండ తీవ్రతకు మంచినీరు, శీతలపానీయాలు కొబ్బరి నీళ్ల తాటిముంజలకు వాడకం పెరిగింది. దీంతో వాటికి గిరాకీ పెరిగింది. ఎండ వేడికి తారు రోడ్లు కరిగిపోతున్నాయి. సాయంత్రం 6 గంటలు దాటిన వేడి తగ్గటం లేదు. రాత్రి సమయంలో సైతం వేడి గాలులు వీస్తున్నాయి. దీనికి తోడు కొద్దిరోజులుగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా తరచూ కరెంట్ కోత విధిస్తున్నారు. దీంతో ఫ్యాన్ తిరగక, గాలి ఆడక జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి -నందిగామ : నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా నందిగామ పట్టణంలో రైతు పేట సెంటర్లో చావా సతీష్ ఫ్రెండ్స్ సర్కిల్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర తెలుగు యువత నాయకులు చావా సతీష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ తెలుగు జాతికి వెలుగు ఎన్టీఆర్, ప్రపంచంలో ఎక్కడ ఉన్నా తెలుగువారి ఆరాధ్య దైవం, ఎస్సీ , ఎస్టి,బీసీ, మైనారిటీ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఎన్టీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హెూదాలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కుక్కలకు త్వరలో రిజిస్ట్రేషన్

- త్వరలో పెంపుడు, వీధి కుక్కల గుర్తింపు
- విఎంసి విఎఎస్ డాక్టర్ రవిచంద్

ప్రజాశక్తి-విజయవాడ : ఏది వీధి కుక్కో, ఏది పెంపుడు కుక్కో అనేది తెలుసుకునేందుకు విజయవాడలో పెంపుడు కుక్కలకు రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించబోతున్నట్లు , తద్వారా ప్రతి పెంపుడు కుక్కకు ఒక ఐడి నెంబర్‌తో పాటు ట్యాగ్ ఏర్పాటు చేయడం జరుగుతుందని నగరపాలక సంస్థ వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ (వి.ఎ.ఎస్) డాక్టర్ ఎ రవిచంద్ అన్నారు. విజయవాడ నగర వ్యాప్తంగా కుక్కలు, ఆవులు, పందులు, కోతుల బెడద నివారణకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించబోతున్నట్లు విఎఎస్ తెలిపారు. నగరంలో కుక్కలు, కోతులు, పశువులు, పందుల బెడద నియంత్రణకు తీసుకుంటున్న చర్యలపై ప్రజాశక్తికి విఎఎస్ ప్రత్యేక ఇంటర్వ్యూనిచ్చారు.

ప్రశ్న: విజయవాడ నగరంలో కుక్కల బెడద నివారణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

జవాబు: కుక్కల బెడద నివారణకు నగరపాలక సంస్థ పలు రకాల చర్యలు తీసుకుంటుంది. నగర వ్యాప్తంగా వీధి/పెంపుడు కుక్కలు ఏవైతేనేమి సుమారు 30 వేలకు పైగా ఉంటాయని ఒక అంచనా. కుక్కల నియంత్రణ ఆపరేషన్ కార్యక్రమం నిరంతరం జరుగుతుంటుంది. వీటి నియంత్రణకు ఆపరేషన్స్ చేయడానికి సింగ్‌నగర్‌లో ఒక షెడ్ కూడా ఉంది. రోజుకు 40 కుక్కలకు ఆపరేషన్ జరుగుతుంటాయని, వీటిని 100 వరకు పెంచడానికి షెడ్యు సామార్థ్యాన్ని పొడిగించాల్సి ఉంది. ఈ మధ్య కాలంలో కుక్కల నియంత్రణ ఆపరేషన్లు ఎక్కువుగానే జరుగుతున్నాయి. హైదరాబాద్‌కు చెందిన నవోదయ వెట్స్ సొసైటీ అనే స్వచ్చంద సంస్థ నాలుగు సంవత్సరాల నుంచి వారి డాక్టర్ల సాయంతో కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరుగుతున్నాయి. సింగ్‌నగర్‌లో ఆపరేషన్ థియోటర్‌తో పాటు కెన్నెల్స్ (బోన్, లైటింగ్, ఫ్యాన్లు తదితర వాటిని) విఎంసి ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. గత ఏడాది కాలంలో నాలుగు వేల కుక్కలకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగాయి. పెంపుడు కుక్కలకు క్రమం తప్పకుండా వ్యాక్సిన్ చేయించాల్సి ఉంటుంది. వీధుల్లో కుక్కలను వదలటానికి వీలు లేదు. కుక్కలను పట్టే టీమ్ నగర వ్యాప్తంగా 14 మంది పని చేస్తున్నారు.

ప్రశ్న: వీధి కుక్కల తాకిడి నగరంలో ఎక్కువుగా ఏఏ ప్రాంతాల్లో ఉంటుంది?

జవాబు: డంపర్‌బిన్స్, హెూటల్స్, రెస్టారెంట్లు, మాంసం విక్రయదుకాణాల వంటి చోట్ల మిగిలిపోయిన ఆహారం, వేస్ట్‌గా ఉండే మాంసం పడేసి ఉంటారో అటువంటి చోట్ల కుక్కల ఎక్కువుగా ఉంటాయి. ప్రధానంగా కృష్ణలంక, కరెన్సీనగర్, సింగ్‌నగర్, ఆర్ఆర్‌పేట, వాంబేకాలనీ, కబేళా, వన్‌టౌన్ తదితర ఏరియాల్లో ఎక్కువుగా కుక్కలు సంచరిస్తా ఉంటాయి.

ప్రశ్న: జంతుసంరక్షణా బోర్డు ఏమి చెబుతుంది?

జవాబు: దేశ అత్యున్నత న్యాయ వ్యవస్థ అయిన సుప్రీంకోర్టు పరిధిలో నడిచే జంతు సంరక్షణా భోర్డు(యానిమల్ వెల్ఫేర్ బోర్డు) అన్ని రాష్ట్రాలకు మార్గదర్శకాలను విడుదల చేసిన దాని ప్రకారం...వీధి కుక్కలను చంపడానికి వీలు లేదు. వాటి సంతానోత్పత్తి నియంత్రణకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాలి. యాంటి రాబిస్ వ్యాక్సిన్లు చేయించాలి. కుక్కలను ఎక్కడయితే పట్టుకుంటామో అటువంటి చోటునే వదలాల్సి ఉంటుంది.

ప్రశ్న: కుక్కలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఎప్పుడు ప్రారంభించే అవకాశం ఉంటుంది?

జవాబు: ఇటువంటి ప్రక్రియను ప్రారంభించే ముందుగా నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌తో సమగ్రంగా చర్చించాల్సి ఉంటుంది. ప్యారీస్ వెళ్లిన ఆయన తిరిగి వచ్చిన అనంతరం మాట్లాడటం జరుగుతుంది. వీధి కుక్క లేదా పెంపుడు కుక్కా అనేది తెలుసుకోవడానికి సులువుగా ఉండటానికి వీలుగా కుక్కలున్న ప్రతి ఇంటికీ సర్వే చేయించి, వాటికి ఒక ఐడి నెంబర్ ఇచ్చి, ట్యాగ్ కూడా ఏర్పాటు చేస్తాం.దీని కోసం సిటీ కేబుల్ లేదా పేపర్ యాడ్ ద్వారానో విస్తృతమైన ప్రచారం చేయించాలి. ఇప్పటికే విశాఖపట్నంలో ఈరిజిస్ట్రేషన్ ప్రక్రియ నడుస్తుంది. అక్కడ ప్రతి పెంపుడు కుక్కకు రూ. ఐదు వందలు చెల్లిస్తున్నారు. ఇక్కడా కూడా ఎంత అనేది నిర్ణయించే ముందు కమిషనర్‌తో చర్చించిన అనంతరం వారు నిర్ణయిస్తారు.

ప్రశ్న: ఆవులు, పందులు, కోతుల బెడద నివారణకు కూడా తీసుకుంటున్న చర్యలు వివరించండి?

జవాబు: అనేక మంది ఆవుల యజమానులు పాలు తీసుకున్న తరువాత వీధుల్లోకి తోలుతుంటారని, ఇటువంటి వాటిని గుర్తించామని, నగర వ్యాప్తంగా సుమారు 300కు పైగా ఉంటాయని ఒక అంచనా. ట్రాఫిక్‌కు ఇబ్బందిగా ఉండటంతో ఇప్పటి వరకు ఆవుల యజమానులకు వారి వారి ఆవులను వీధుల్లో వదల వద్దని చెప్పడం, లేదా ఫెనాల్టీ రూపంలో జరిమానాలు విధించడం జరుగుతుందని, ఇక నుంచి సింగ్‌నగర్ ఎక్సెల్‌ప్లాంట్ వద్ద ఎకరన్నర ప్లేస్‌లో బందెలదొడ్డిని ఏర్పాటు చేసి, అక్కడకు తరలించడం జరుగుతుందని,ఈ ప్రక్రియ త్వరలోనే పూర్తి అవుతుంది. అలాగే పందుల నియంత్రణకు పాతపాడు వద్ద ఒక్కొక్కరికి రెండు సెంట్లు చొప్పున 53 మందికి స్థలం కేటాయించి, అక్కడే పందులను పెంచుకునే విధంగా సదుపాయం కల్పించామన్నారు. నగర వ్యాప్తంగా కోతుల నియంత్రణకు కూడా చర్యలు తీసుకుంటున్నాం.

రెజ్లర్లపై పోలీసుల చర్యలకు నిరసన

ప్రజాశక్తి -నందిగామ : ఢిల్లీలో న్యాయం కోసం పోరాడుతున్న రెజ్లర్‌లపై జరిగిన పోలీసు అధికారుల దాడులను ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, సిఐటియు, ప్రజాసంఘాల నాయకులు ఖండించారు. రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరన్ సింగ్ ను అరెస్ట్ చేయాలని జడ్పీ హై స్కూల్ నందు కొవ్వొత్తుల ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. న్యాయవిద్యార్థి అనీఫ్ మాట్లాడుతూ మహిళా అథెట్లపై లైంగిక దాడి, బెదిరింపులకు పాల్పడ్డారని ఆరోపణలు ఎదుర్కొంటున్నా కూడా ఎం.పి ని అరెస్ట్ చేయడంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్నదని ఇది బిజెపి నిరంకుశత్వానికి నిదర్శనం అని అన్నారు. అంతర్జాతీయ స్థాయిలో విజయం సాధించి దేశంలో గౌరవప్రదమైన క్రీడాకారులు పట్ల బిజెపి ఎంపీ లైంగిక వేధింపులకు గురి చేయడం చాలా దారుణమని ఆయన అన్నారు. స్టేడియంలో శిక్షణ తీసుకోవాల్సిన క్రీడాకారులు ఢిల్లీలో గత మూడు రోజులుగా జంతర్ మంతర్ దగ్గర వివిధ రూపాల్లో

నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తూంటే దేశానికి అవమానకరం అని ఆయన తెలిపారు. లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ ని తక్షణమే అరెస్టు చేయకపోతే ఉద్యమాన్ని తీవ్రతం చేస్తామని హెచ్చరించారు. సిఐటియు మండల నాయకులు కటారపు గోపాల్, డివైఎఫ్ఐ నాయకులు జక్కులూరి రవి, నందిగామ బార్ అసోసియేషన్ నాయకులు ఆజాద్, ముస్లిము నాయకులు ఖలిల్, భూపాల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంథాలయం నందు 21వ రోజు ఆదివారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం నిర్వహించారు. మొదటగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి విద్యార్థులచే కథల స్కిప్టును విఅర్ఓ తూములూరి చంద్రశేఖరావు వేయించారు. అనంతరం అట్టముక్కలతో ఫోటో ఫ్రేమ్ తయారుచేయటంను సి.సి మల్లిక నేర్పించారు. ఈకార్యక్రమంలో గ్రంథ పాలకురాలు ఆలేటి ప్రభ, గ్రంథాలయ సిబ్బంది శ్యామల, సత్యవతి పాల్గొన్నారు.

అంధకారంలో రాజీవ్‌గాంధీ పార్కు

- విద్యుత్ కోతతో పార్కులో చీకటిమయం
- ఏమి జరుగుతుందోనని భీతిల్లిన సందర్శకులు
- ప్రత్యమ్నాయంగా జనరేటర్ల సదుపాయం కల్పించని విఎంసి అధికారులు, కాంట్రాక్టర్
- ఇలా అయితే సందర్శకుల తాకిడి తగ్గిపోయే అవకాశం





చీకటిమయంగా ఉన్న పార్కు

ప్రజాశక్తి-విజయవాడ : స్థానిక రాజీవ్‌గాంధీపార్కులో ఆదివారం రాత్రి గాఢాంధకారంగా తయారయింది. 8.15 గంటల సమయములో విద్యుత్ కోత కారణంగా పార్కులో ఒక్క సారిగా చీకటిమయం అయింది. దీంతో సందర్శకులు ఒక్క సారిగా ఆందోళనకు గురైనారు. ఆదివారం కావడంతో చిన్నారులు, యువతీ యువకులు, మహిళలు అధిక సంఖ్యలో ఉన్నారు. విద్యుత్ కోతల సమయములో ప్రత్యమ్నాయంగా విద్యుత్ సదుపాయం ఉండే విధంగా జనరల్ ఏర్పాటు చేయాల్సిన విఎంసి అధికారులు కానీ, లోపల కాంట్రాక్ట్ తీసుకున్న వారు కానీ పట్టించుకోనందున విద్యుత్ కోత సమయాల్లో సందర్శకులు తీవ్ర అసౌకర్యం, ఇబ్బదులకు గురికావాల్సి వస్తోందని పలువురు సందర్శకులు వ్యక్తం చేశారు. పెద్దలకు రూ.20, చిన్నారులకు రూ.10 ఎంట్రీటికెట్ ధర పెట్టి వసూలు చేస్తూనే, మరొక వైపున టూ విల్లర్, కారు పార్కింగ్‌కు అధిక మొత్తంలో వసూలు చేస్తున్న విఎంసి విద్యుత్ కోతల సమయాల్లో ప్రత్యమ్నాయం ఏర్పాటు చేయడంలో పూర్తిగా విఫలమవుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆదివారం రాత్రి ఏర్పడిన విద్యుత్ అంతరాయం కారణంగా సందర్శకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. సుమారు 20 నిమిషాలకు పైగా గాఢాంధకారంలో సందర్శకులందరూ ఉండాల్సి రావడంతో ఏమి జరుగుతుందోనని భీతిల్లినట్లు పలువురు వ్యక్తం చేశారు. చేసేది లేక సెల్‌ఫోన్ లైట్ వెలుగుల్లో కాలం గడపాల్సి రావడం గమనార్హం. ఇప్పటికయినా ప్రత్యమ్నాయంగా జనరేట్ సదుపాయం కల్పించాలని వారు కోరుతున్నారు. లేనట్లయితే సందర్శకుల తాకిడి తగ్గిపోయే అవకాశం లేకపోలేదని చెప్పక తప్పదు.

జిల్లావ్యాప్తంగా ఎన్టీఆర్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-యంత్రాంగం

టిడిపి వ్యవస్థాపకులు, మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు శతజయంతి ఉత్సవాలు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆదివారం ఘనంగా జరిగాయి. **చల్లపల్లి :** షేక్ సిలార్, పఠాన్ దావూద్ ఖాన్, షేక్ మొహమ్మద్దీన్, షేక్ భాషాలను ఘనంగా సన్మానించారు. టిడిపి జిల్లాఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్, మండల అధ్యక్షుడు మోర్ల రాంబాబు, మోర్ల శివప్రసాద్, కొడాలి మురళి, నిడమానూరు దిలీప్ కుమార్, రవి, చంద్రశేఖర్ పాల్గొన్నారు. చల్లపల్లి, పాగోలు, పురిటిగడ్డలో మండలి వెంకట్రామ్ మాట్లాడారు. మోర్ల రాంబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీ పిట్టు వెంకటేశ్వరమ్మ, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, పైడిపాముల స్వప్న పాల్గొన్నారు. **ఘంటసాల :** మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. బండి పరాత్పరరావు పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అయినపూడి భాను ప్రకాష్, పరిశే చలపతి, కాకుమాని రంగారావు, భలే, వెంకటేశ్వరరావు, సోలే శ్రీను, దిరిశం సుధీర్, తుమ్మలచర్ల మురళీకృష్ణ, గొర్రెపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు. చిట్టూర్పులో టీడీపీ నేత గుత్తికొండ ప్రసాద్, దేవరకోటలో మండలి బుద్ధప్రసాద్ పాల్గొన్నారు. గువ్వాబత్తిన నాగేశ్వరరావు, పరిశే చలపతి, తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), దాసం రామకృష్ణ, పైడిపాముల నెహ్రూ, మేకా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. **కలెక్టరేట్ (కృష్ణా) :** మచిలీపట్నం బస్టాండ్ సెంటర్లో ఎన్టీఆర్ కాంస్య విగ్రహానికి టిడిపి జిల్లా అధ్యక్షుడు, బందరు మాజీ పార్లమెంటు సభ్యుడు కొనకళ్ళ నారాయణరావు నివాళు లర్పించారు. తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొనకళ్ళ జగన్నాథరావు (బుల్లయ్య), యశ్వంత్ వర్మ, ఎండి ఇలియాస్ పాషా, పిప్పళ్ళ వెంకట కాంతారావు, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, పంచ పర్వాల కాశీ విశ్వనాథం, కాగిత వెంకటేశ్వరరావు, పి.వి ఫణి కుమార్, కాసాని భాగ్యరావు పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు :** మండలంలోని డోకిపర్రులో కొంతమంది వైసిపి కార్యకర్తలు తెలుగుదేశం పార్టీలో చేరారు. టిడిపి గుడివాడ నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి వెంకటేశ్వరరావు, కొనకళ్ళ నారాయణ మాట్లాడారు. వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత టిడిపి నాయకులు వెనిగండ్ల రాము మాట్లాడుతూ పార్టీలో చేరిన కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు. గుడివాడ నియోజకవర్గంలో 2024 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం ఖాయమని ధీమా వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో అనేక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల అభిమానాన్ని చూరగొన్నానన్నారు. రాబోయే రోజుల్లో అనేక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తానని తెలిపారు. గుడివాడ అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, గుడ్లవల్లేరు మండల టిడిపి అధ్యక్షుడు కొసరాజు బాపయ్య చౌదరి, బెల్లంకొండ ఏడుకొండలు, తూము పద్మజ పాల్గొన్నారు. **గన్నవరం :** ఆగిరిపల్లిరోడ్డులో ఎన్టీఆర్ కళా పరిషత్ అధ్యక్షులు కలాం నేతృత్వంలో రామారావు విగ్రహానికి టిడిపి సీనియర్ నాయకులు ఆరవపల్లి బోస్ నివాళులర్పించారు. పలువురు నాయకులు పాల్గొన్నారు. **కోడూరు :** కోడూరులోని గొల్లపాలెం రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి, ప్రధాన సెంటర్లోని చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి మండల అధ్యక్షులు బండే శ్రీనివాసరావు, కాగిత రామారావు,మద్దూరి కాంతారావు, సుంకర లక్ష్మి, పూతబోయిన శ్రీనివాసరావు, దేవన బోయిన వెంకటేశ్వరరావు, అద్దంకి పాండురంగారావు, కూరాకుల ప్రసాద్,ఉప్పాల కోటేశ్వరరావు, అప్పికట్ల రవీంద్ర, బడే పిచ్చియ్య, బొలిశెట్టి విట్టల్ రావు,పిల్లి మల్లికార్జున రావు, వేములపల్లి శ్రీకృష్ణ, బెల్లంకొండ కోటేశ్వరరావు, బెల్లంకొండ వెంకటేశ్వరరావు, బండే వెంకటేశ్వరరావు, కాగిత ప్రసాద్, దావు చిన్నబాబు, గంజాల సుందరరావు, మల్లాది ప్రసాద్, గుంటూరు గిరి, మోర్ల మాణిక్యాలరావు, వీరంకి వెంకన్న, మేకా రమేష్ పాల్గొన్నారు. **పెదపారుపూడి :** మండలంలోని దోసపాడు రైల్వే గేట్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, సజ్జ శివకుమార్, గొరిపర్తి రవికుమార్,కలపాల కిషోర్, నాగదేసి విజయ ప్రకాష్, కూచిపూడి సుబ్బయ్య, మంగ దొడ్డి శ్రీనివాసరావు, నత్త చిట్టి బాబు, రాసూరి ప్రభుదాసు, నాగదేసి జయరాజు, ఇలపర్తి పండు నివాళులర్పించారు. మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి ఇంటి వద్ద సూర్యదేవ రాయల్ శ్యాం ప్రసాద్, నత్తా వాణి, మధు, దగాని జోసఫ్, నల్లబాబు నివాళు లర్పించారు. టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు మాట్లాడారు. ఉజ్జినేని అనిల్, దానబోయిన వెంకటనారాయణ, పామర్తి స్వామి, బోయిన నాగరాజు, గోవాడ రాంబాబు, జూపల్లి రాజేష్, గోగం రామారావు, కనుమూరి కిషోర్ పాల్గొన్నారు. **తోట్లవల్లూరు :** మండలంలోని గరికపర్రులో టిడిపి మండలాధ్యక్షుడు వీరపనేని శివరాం ఆధ్వర్యంలో నివాళులర్పించారు. దేవినేని అపర్ణ మాట్లాడారు. గ్రామ సర్పంచ్ వీరంకి రమాదేవి, ఎంపిటీసీ నర్రా అప్పారావు, గూడపాటి గిరిబాబు,ఎస్ వి కృష్ణారావు, హనుమంతరావు, లక్ష్మణరావు పాల్గొన్నారు. **ఉయ్యూరు:** ముదునూరులో టిడిపి నాయకులు పాలడుగు బాలాజీ, మాధవి ఆధ్వర్యంలో స్థానిక సెంటర్లో మండలపార్టీ అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గండిగుంటలో కొండాప్రవీణ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహానికి కుటుంబరావు, పోతురెడ్డి పూలమాలవేశారు. ఉయ్యూరులో పార్టీ కార్యాల యం వద్ద ఎన్టీఆర్ చిత్రపటం వద్దమాజీ చైర్మన్లు జంపాన పూర్ణచంద్రరావు, అబ్దుల్ ఖుద్దూస్ పార్టీ నాయకులు మీసాల అప్పలనాయుడు, చిరంజీవి, నజీర్ నివాళు లర్పించారు. టిడిపి మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావు ఆధ్వర్యంలో ముదునూరు, గండిగుంట, ఆకునూరు, చిన ఓగిరాల, కడవకొల్లు, కాటూరు, ముదునూరు, శాయిపురంలో ర్యాలీలు జరిగాయి. ముదునూరులో బస్సుకు పార్టీ అధ్యక్షుడు పాలడుగు బాలాజీ జెండా ఊపి ప్రారంభించారు. మాధవి, ప్రవీణ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.**గన్నవరం :** బాపులపాడు మండలం వీరవల్లిలో లంకా సురేంద్ర మోహన్ బేనర్జీ, తెలుగు రైతు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుండపనేని ఉమావరప్రసాద్ నివాళులర్పించారు. ఎంపిటీసీ అమృతపల్లి సూర్యనారాయణ, పిల్లా రామారావు, ఉపసర్పంచ్ లంక అజేయ్ , కలపాల రాజబాబు , లింగమనేని శ్రీనివాసరావు (చిన్ని), మండాది రవీంద్ర, వేణు గోపాల్ కగ్గా శివ, నందమూరి కృష్ణ, షేక్ సుభాని, వేగుంట మల్లికార్జునరావు, లింగమనేని ఉమా, నందమూరి సత్యనారాయణ,మోర్ల కనకరావు, పిల్లా అదృష్టరావు, చిల్లకంటి రమేష్, నళీనీకాంత్, మహేశ్, వంగపండు సూర్యప్రకాశ్ , వల్లూరి చిన్నా, సీతారామయ్య పాల్గొన్నారు. **గుడివాడ :** స్థానిక ఎన్‌టిఆర్ స్టేడియంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు నివాళులర్పించి రాజమండ్రి వెళ్లారు. గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) ఎన్టీఆర్ విగ్రహానికి నివాళు లర్పించారు. అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను పాల్గొన్నారు. స్థానిక మార్కెట్ సెంటర్లో యలవర్తి యువసేన ఆధ్వర్యంలో రావి వెంకటేశ్వరరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, టిడిపి నేత వెనిగండ్ల రాము కేక్ కట్ చేశారు. అనంతరం యలవర్తి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని నేతలు ప్రారంభించారు. యలవర్తి యువసేన కన్వీనర్ మిక్కిలినేని రమేష్, మాజీ కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి కష్ణారావు, శొంటి రామకృష్ణ, టిడిపి నాయకులు, యలవర్తి యువసేన సభ్యులు పాల్గొన్నారు. గుడివాడ రూరల్ మండలం బొమ్ములూరులో తూర్పు కృష్ణా డెల్టా కమిటీ మాజీ చైర్మన్ గుత్తా చంటి ఆధ్వర్యంలో సీనియర్ టిడిపి నాయకులు వెనిగండ్ల రాము, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి పాల్గొన్నారు. అనంతరం మహిళలకు పసుపు కుంకుమ పంపిణీ చేశారు. **మొవ్వ :** మొవ్వ మండల వ్యాప్తంగా గ్రామగ్రామానా టిడిపి శ్రేణులు ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

అవనిగడ్డ : స్థానిక గాంధీ క్షేత్రంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు మండలి వెంకట్రామ్ ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, బండే కనకదుర్గ, మండలి ఉదయభాస్కర్, అన్నపరెడ్డి లక్ష్మీనారాయణ, షేక్ బాబావాలి, మెగావత్ గోపి, బచ్చు మల్లికార్జునరావు, బర్మా శ్రీనివాసరావు, యలవర్తి చిన్నా, కొండవీటి పాండురంగారావు, చిన్ను బాబురావు, గుంటూరు వినయ్, చెన్ను గాంధీ, తండు గంగాధర్, శ్రీను నాయక్, పరిమిశెట్టి బాబు, రాజబాబు, పిచ్చయ్య పాల్గొన్నారు. **పమిడిముక్కల :** మండలంలోని గోపువానిపాలెంలో ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్‌ఛార్జి వర్ల కుమార్‌రాజా నివాళులర్పించారు. సర్పంచ్ యార్లగడ్డ భూషయ్య, మర్రివాడ గ్రామ సర్పంచ్ పంపుగడవల ఫ్రాన్సిస్, తెలుగు మహిళా అధ్యక్షురాలు మైనేని ఇందిర, యార్లగడ్డ రాజేంద్రప్రసాద్, యార్లగడ్డ శివశంకర్, తాతినేని రవికుమార్, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



తోట్లవల్లూరులో

పమిడిముక్కలలో

పెదపారుపూడిలో

కోడూరులో

అవనిగడ్డలో



మచిలీపట్నంలో

జటావత్ జేజమ్మకు పాటూరు రామయ్య ఘన నివాళి

ప్రజాశక్తి-ఘంటసాల

తెలుగురావుపాలెం మాజీ సర్పంచ్ కీర్తిశేషులు జటావత్‌రెడ్డి - సతీమణి జేజమ్మ రెండో వర్ధంతి సందర్భంగా గ్రామంలో ఏర్పాటు చేసిన అమరస్థూపం వద్ద ఆదివారం మాజీ ఎమ్మెల్యే పాటూరి రామయ్య అరుణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా జటావత్‌రెడ్డి-జేజమ్మ దంపతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామాభివృద్ధికి జటావత్ రెడ్డి విశేష కృషి చేశారని, ఆయన సతీమణి జేజమ్మ చేదోడు వాదోడుగా ఉంటూ పేద ప్రజలకు సేవలందించారని పాటూరి రామయ్య గుర్తు చేశారు. రెడ్డి- జేజమ్మ దంపతులను ప్రజలు ఎన్నటికీ మరిచిపోరని, తల్లిదండ్రులను గుర్తుంచుకుని ప్రతీ ఏడాది వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్న వారి కుమారుడు బాలాజీ, కుటుంబ సభ్యులు అభినందనీయులని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు వాకా రామచంద్రరావు, మండల కార్యదర్శి మేడంకి వెంకటేశ్వరరావు, శ్రీకాకుళం ఎంపిటిసి తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), తెలుగురావుపాలెం సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, మాజీ సర్పంచ్ పైడిపాముల నెహ్రూ, సీనియర్ కమ్యూనిస్టు వెంకటేశ్వరరావు, కుంపటి బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న పాటూరు రామయ్య

వాసవీ క్లబ్ చేయూత

ప్రజాశక్తి-కోడూరు

ఉల్లిపాలెం గ్రామంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి సర్వం కోల్పోయి కట్టుబట్టలతో మిగిలిన చాట్రగడ్డ రంగారావు కుటుంబానికి వాసవి క్లబ్ దివిసీమ సభ్యులు ఆర్థిక చేయూత అందించారు. ఆదివారం వాసవి క్లబ్ దివిసీమ కోడూరు సభ్యులు బియ్యం, గృహ ఉపకరణ వస్తువులు అందించగా చల్లపల్లి ఆర్యవైశ్య ప్రముఖులు విస్సంశెట్టి మొగలేశ్వర గుప్తా బియ్యం, పచారి సరుకులు, దుస్తులు, రూ.2000 నగదును అందజేశారు. ఈ సందర్భంగా బూరగడ్డ హరినాథ్‌బాబు, మద్దాళి ప్రసాద్ మాట్లాడారు. అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రజా ప్రతినిధులు సాయం అందించి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ దివిసీమ కోడూరు అధ్యక్షులు దేసు మల్లికార్జున రావు, కార్యదర్శి అర్వపల్లి బుజ్జి, కోశాధికారి కోడూరు సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు అద్దేపల్లి సత్యనారాయణ, ఆర్గనైజర్ అన్నం శివరామకష్ణ , ఉల్లిపాలెం గ్రామ పెద్దలు కటకం కుటుంబ రావు, సిద్దినేని వెంకట భారత రావు, గళ్ళా పాములు, వడ్డే బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

సహాయాన్ని అందజేస్తున్న క్లబ్ ప్రతినిధులు

విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి

నందిగామ ప్రతిభా హైస్కూల్ ప్రిన్సిపల్ మస్తాన్, డైరెక్టర్ అలీ

ప్రజాశక్తి-నందిగామ

విద్యార్థుల ఉజ్వల భవితకు, సంపూర్ణ వికాసానికి ప్రతిభ హైస్కూలు 18 వసంతాలుగా కృషి చేస్తుందని పాఠశాల ప్రిన్సిపల్ ఎం.డి.మస్తాన్, డైరెక్టరు ఎం.డి.షేర్ అలీ పేర్కొన్నారు. తమ పాఠశాలలో సాధారణ విద్యార్థులతో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నామని చెప్పారు. 2022-23 పదవ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాలలో తమ విద్యార్థులు విజయభేరి మోగించారని తెలిపారు. 600 మార్కులకు గాను షేక్ ఆషా 573 మార్కులు సాధించి నందిగామ టాపర్‌గా నిలిచారని పేర్కొన్నారు. సబ్జెక్టుల వారిగా తెలుగులో 100కి 100 మార్కులు, హిందీ 98 మార్కులు, ఇంగ్లీషు 97 మార్కులు, గణితం 99 మార్కులు, సైన్స్ 99 మార్కులు, సోషల్ 99 మార్కులు సాధించారని తెలిపారు. సయ్యద్ సద్యా 569, ఆర్.వెంట త్రిష 566 మార్కులు, షేక్ ఇష్రాత్ బేగం 558 మార్కులు, షేక్ కరీముల్లా 543 మార్కులు, షేక్ ఖాజా మోహిద్దీన్ 536 మార్కులు, కె.ఉమా హేమ శ్రీ 527 మార్కులు సాధించారని తెలిపారు. శాస్త్రీయ విద్యాబోదన, విజ్ఞాన సముపార్జనే ప్రధాన ధ్యేయంతో పాటు ఉన్నత నైతిక విలువలు, క్రమశిక్షణకు ప్రాధాన్యత నిస్తూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేస్తున్న విద్యా సంస్థ ప్రతిభా హైస్కూలు అని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను విద్యా ఆణిముత్యాలుగా, విద్యారత్నాలుగా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. ప్రతి విద్యార్థి సామర్థ్యాన్ని మెరుగుపర్చటమే తమ లక్ష్యమన్నారు.

నిరంతరం కార్యాసాధన, నిరుపమాన విజ్ఞాన సముపార్జన, అనుభవజ్ఞులైన, అంకిత భావముల ఉపాధ్యాయులచే నైతిక విలువలతో కూడిన విద్యాబోధన అందిస్తున్నామని చెప్పారు. స్పోకెన్ ఇంగ్లీషు, కమ్యూనికేషన్ స్కిల్స్, గుడ్ హ్యాండ్ రైటింగ్ ప్రాధాన్యత, సిసిఇ సిలబస్‌కు అనుగుణంగా సైన్స్ మోడల్స్ చార్టులు, ప్రయోగశాల పరికరాలతో అర్థమయ్యే రీతిలో బోధన, విద్యార్థుల మానసిక అంతరాళంలో ఉన్న ఆలోచనలు గమనించి, వారి నైపుణ్యాలను వెలికి తీస్తూ ప్రతి ఒక్కరిని ప్రోత్సహించే విధంగా విద్యాబోదన చేస్తున్నామని చెప్పారు. విద్యార్థుల వాక్యులబరిని పెంపొందిస్తూ స్పెల్లింగ్ బి కాంపిటేషన్స్ నిర్వహించటం, విద్యార్ధుల సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే విభిన్న జ్ఞాన,వినోద, సాంస్కృతిక సంబంధ కార్యక్రమాలు నిర్వహాణ చేయటం జరుగుతుందన్నారు. అబాకస్,వేదిక్ మ్యాథ్స్, గ్రూప్ డిస్కషన్, క్విజ్, వకృత్వ, వ్యాసరచన, యోగ, ధ్యానం, అన్ని రకాల గేమ్స్, మ్యూజిక్,డాన్స్ తదితర వాటిపై ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతందన్నారు. పరీక్షలు నిర్వహించిన తర్వాత ఆన్సర్‌షీటు ఫైల్‌ను,ప్రోగ్రెస్ రిపోర్టును తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి ఇవ్వటం జరుగుతుందన్నారు. ప్రతి తరగతికి పరిమితమైన విద్యార్థులు, ప్రతి విద్యార్థిపై వ్యక్తిగత శ్రద్ధ, అతి తక్కువ ఫీజులతో అత్యాదునిక పద్ధతులతో, అనుభవజ్ఞులైన క్వాలిఫైడ్ టీచర్లచే విద్యాబోధన చేయటం జరుగుతుందన్నారు. బస్‌సౌకర్యలం కలదని, అడ్మిషన్లు జరుగుతున్నాయని చెప్పారు.

ఇంటర్ ఫలితాల్లో ప్రతిభా ఎంఆర్‌ఆర్ ప్రతిభ

2022-23 ఇంటర్మిడియట్ ఫలితాలలో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబర్చారని ప్రతిభా ఎంఆర్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎండి.ఖాసిమ్, డైరెక్టర్ ఎం.డి.షేర్ అలి తెలిపారు. జూనియర్ ఇంటర్‌ఫలితాలలో ఒత్తిడి లేని విద్యా విధానం, ప్రతిరోజు 8 గంటలు క్లాసులు నిర్వహణ, ఆదివారాలు, పండుగ దినాలు సెలవు అని, ఖచ్చితంగా టార్గెటుః మార్కులు సాధించటం, సబ్జెక్టు అధ్యాపకులచే స్టడీ అవర్స నిర్వహణ, చదువులో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతుల నిర్వహణ, వెనుక బడిన వారికి స్కాలరుషిపు సౌకర్యం కలదని చెప్పారు.

మొదటిపేజీ తరువాయి

మాన్యువల్‌గానే ఉద్యోగోన్నతులు చేపట్టాలి

ఆర్థిక కార్యదర్శి మరియు ఏ పి టి టి ఎ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ ఆర్ అస్లాం, యు టి ఎఫ్ కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి జె లెనిన్ బాబు, ఎస్‌టియు కృష్ణాజిల్లా అధ్యక్షుడు మండవ శ్రీనివాస్, ఎస్‌టియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు వేముల బిక్షమయ్య, ఎపిటిఎఫ్ (257) కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ వి రామారావు, ఏ. సుబ్రహ్మణ్యం, ఎపి టి ఎఫ్ (1938) కృష్ణా జిల్లా అధ్యక్షులు కె శేషగిరి, నాయకులు ఎన్.రామ బ్రహ్మం,బి టి ఏ, నాయకులు కొమ్ము నూకలయ్య, యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం సూపరింటెండెంట్ పవన్, నాగరాజుకు వినతిపత్రం అందజేశారు.

అభివృద్ధి ప్రాజెక్టులకు భూముల సేకరణ

సరిహద్దుల్లో బై జంక్షన్ రాళ్లు, మూడు గ్రామాల సరిహద్దుల్లో ట్రై జంక్షన్ రాళ్లు పాతారు. 60 గ్రామాల్లో రెండో దశ రీసర్వే పనులు జరుగుతున్నాయి.

ప్రశ్న: ఉద్యోగుల బదిలీలు దరఖాస్తులు ఎన్ని వచ్చాయి. ?

జ: ఉమ్మడి జిల్లా ప్రాతిపదికన రెవెన్యూలో ఉద్యోగ బదిలీలు జరుగుతాయి. దరఖాస్తుకు గడువు పూర్తయిన తర్వాత వాటిని పరిశీలిస్తాం. ఒకే ప్రాంతంలో ఐదేళ్ళుగా పనిచేస్తున్న వారు తప్పనిసరిగా బదిలీ అవ్వాలి. పారదర్శకంగా బదిలీల ప్రక్రియ నిర్వహిస్తాం.

'ఉపాధి'కి గండం !

పేద ప్రజలకు అంతో ఇంతో ఆసరాగా నిలుస్తున్న మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం (ఎంజిఎన్‌ఆర్‌ఇజిఎస్)కు కేంద్ర బడ్జెట్‌లో కేటాయింపులు తగ్గించింది. క్షేత్రస్థాయిలో ఉపాధి పనులపైన ప్రభావం పడుతోంది. ఉపాధి పనులు నిర్వహించే ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పన ఎండమావిగా మారింది. గతేడాది నవంబర్‌తో పోల్చితే ఈ ఏడాది ఏప్రిల్ నాటికి జిల్లాలో 99,216 జాబ్ కార్డులకు కోతపడటం ఇందుకు నిదర్శనంగా నిలుస్తోంది. ఈ చట్టం పరిరక్షకు వ్యవసాయ కార్మికస సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్‌తో సామూహిక రాయబారానికి కార్మికులు సిద్ధమయ్యారు. కృష్ణాజిల్లాలో పారిశ్రామికీకరణ వృద్ధి చెందకపోవడంతో వ్యవసాయ ప్రధానమైన జిల్లాగానే మిగిలి ఉంది. ఖరీఫ్‌లో వరి, రబీలో అపరాలు సాగు ప్రధానంగా ఉన్న ఈ జిల్లాలో ఇటీవల కాలంలో సాగు పద్ధతుల్లోనూ మార్పులు వచ్చాయి. కూలీలతో నాట్లు వేయించే పనిలేకుండానే నేరుగా వెధజల్లే పద్ధతుల్లో వరి సాగుకు రైతులు ఆసక్తి చూపుతున్నారు. హార్వెస్టింగ్ యంత్రాలు ఇబ్బడి ముబ్బడిగా రావడంతో ఖరీఫ్‌లో వరి కోతలు, కట్టేతలు, నూర్పిళ్ళు, రబీలో మినుము తీత నూర్పిడి పనులు సగానికి సగం తగ్గిపోయాయి. ఈ క్రమంలోనే గ్రామీణ పేదలకు వేసవిలో ఉపాధి పనులు ఆసరాగా ఉంటున్నాయి. కేంద్ర బడ్జెట్‌లో వేలాదికోట్లు రూపాయలు కేటాయింపుల్లో కోత పెడ్డడంతో సమస్యగా మారింది.

జాబ్ కార్డులు గల్లంతు

మోపిదేవి మండలం పెదకళ్ళేపల్లి గ్రామ పంచాయతీలో 3,541 జాబ్ కార్డుల్లో ఈ సీజన్‌లో 1041 మంది కార్డులు తొలగించారు. మచిలీపట్నం మండలం సుల్తానగర్‌లో 540 కార్డుల్లో 120 తొలగించారు. ఇది ఈ రెండు గ్రామాల్లో పరిస్థితి మాత్రమే కాదు... జిల్లాలోని 25 మండలాల్లో పరిశీలిస్తే 2022 నవంబర్ నెలలో 3.14, 050 జాబ్ కార్డులకు గానూ 2023 ఫిబ్రవరి నాటికి 2,80, 421కు, ఏప్రిల్ నాటికి వాటి సంఖ్య 2,14,793కు తగ్గిపోయాయి. అంటే 2022 నవంబర్‌తో పోల్చుకుంటే 2023 ఏప్రిల్‌కు 99, 216 జాబ్ కార్డులు గల్లంతయ్యాయి.

ఈ చట్టం ప్రకారం జాబ్ కార్డు ఉన్న కూలీలకు ఒక్కొక్కరికి 100 రోజులు పని కల్పించాల్సివుంది. జిల్లాలో సగటున 35 రోజులు మాత్రమే ఉపాధి లభిస్తోంది. తోట్లవల్లూరు, నాగాయలంక, కోడూరు తదితర మండలాల్లో కేవలం 20 రోజులు మాత్రమే పనులు కల్పిస్తున్నారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కార్మికులు 65 రోజులకు దూరమవుతున్నారు. దీనికి తోడు వేసవిలో ఉపాధి పనులు చేసే కూలీలకు అదనపు అలవెన్స్‌ను రద్దు చేశారు. ఎండ వేడి నుంచి రక్షణకు టెంట్లుకు, కూలీలు దాహార్తి తీర్చుకునేందుకు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్‌లకు, మెడికల్ కిట్‌లకు, పొలుగు ఆరి సరిపించడానికి, తట్టల కొనుగోలు ఇవ్వాల్సిన నిధులను నిలిపివేశారు. దీనికితోడు మస్తర్‌లకు యాప్‌లను తీసుకు రావడం సమస్యగా మారింది. గ్రామీణ ప్రాంతాల్లో సెల్ నెట్ వర్కులు సరిలేక యాప్‌ల్లో కూలీల ఫొటోలు క్యాప్చర్ అవ్వక అవస్థలు పడుతున్నారు. ఇటీవల కాలంలో నిత్యావసర సరుకుల ధరలను ఆకాశాన్నంటినా రోజు కూలీని మాత్రం రూ. 270గానే కేంద్రం నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే రోజుకూలిని పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.600కు పెంచాలని కూలీలు డిమాండ్ చేస్తున్నారు.

ప్రపంచ రుతు స్రావ దినోత్సవం

ప్రజాశక్తి-విజయవాడ: స్థానిక 242వ సచివాలయ పరిధిలో యుసిడి- మెప్మా ఆధ్వర్యంలో ఆదివారం రుతు స్రావ పరిశుభ్రత అవగాహనా ప్రదర్శన, అనంతరం సమావేశం జరిగింది. అనంతరం సమావేశంను నిర్వహించి డాక్టర్ తబిత మాట్లాడుతూ నేడు విద్యార్థి దశ నుండి వ్యక్తి గత పరిశుభ్రత పాటించాలని రుతు స్రావ విషయం లో సిగ్గు పడవలసిన అవసరం లేదు అని అన్నారు ఇలాంటి సమయంలో ప్రతిఒక్కరు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.కౌమార దశలో రుతు స్రావ సమయంలో తలెత్తే సమస్యలను ఎవ్వరికి చెప్పుకోలేపోతున్నారని ఇలాంటి ఇబ్బందులపై ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో మహిళలకు తెలియదు అని వారి అపోహలకు ఆరోగ్యపరమైన సమస్యలకు పరిస్కారం చూపాలంటే ప్రతి మహిళలో ఛైతన్యం రావాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో టెక్నానికల్ నిపుణులు విజయకుమారి, రిసోర్స్ పర్సన్లు, సంఘ సభ్యులు, సచివాలయ సిబ్బంది, ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

386 మందికి వైద్య సేవలు

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్సిటీ: డాక్టర్ ఎం. జె.నాయుడు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అధ్వర్యంలో ఆదివారం జరిగిన మెడికల్ క్యాంపులో386 మందికి ఉచిత వైద్య సేవలు నిర్వహించినట్లు డాక్టర్ ఎం. జే. నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. చిట్టినగర్ లోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో జరిగిన శిబిరానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. ఎముకలు,కీలు, కండరాల సమస్యలపై వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు.ఉచిత వైద్య సేవలతో పాటు మందులను ఉచితంగా పంపిణీ చేసినట్లు తెలిపారు

క్రిమి కీటకాల నివారణలో లైజాల్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: క్రిములు, క్రిమి కీటకాల నుండి రక్షించుకునేందుకు లైజాల్ సరికొత్త ఉత్పత్తులను తీసుకువచ్చిందని సంస్థ ప్రతినిధి డాక్టర్ రాకేష్ శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. లైజాల్ సాదారణ ఫినాయిల్ కన్నా 99.9 శాతం క్రిముల నుండి రక్షణ కల్పిస్తుందని తెలియచేశారు. దీనిపై తమ సంస్థ బృందం ప్రత్యేకంగా పరిశోధించి తెలియచేశారని తెలిపారు. ఫ్లోర్ క్లీనింగ్‌లో లైజాల్ అగ్రగామిగా ఉందని తెలిపారు. ఇంటి పరిసరాలలో ఉండే క్రిముల నుండి కూడా రక్షణ పొందవచ్చని తెలిపారు.

యుపిఎస్‌సి పరీక్షా కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ: విజయవాడ నగరంలో జరిగిన యుపిఎస్‌సి పరీక్షా కేంద్రాలను నగర డిప్యూటి పోలీస్ కమీషనర్ విశాల్ గున్ని ఆదివారం సందర్శించి, పరిశీలించారు. సంబంధిత అధికారులకు పలుసూచనలు చేశారు. మాచవరం పోలీస్ స్టేషన్ పరిధిలోని యు.పి.ఎస్.సి. పరీక్షలు జరుగుతున్న లయోలా కళాశాల, పి.బి.సిద్ధార్థ కళాశాలలో డిసిపి ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. వాటిల్లో విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు పరీక్షా కేంద్రాల చీఫ్ సూపెరింటెండెంట్లకు డిసిపి పలు సూచనలు సలహాలిచ్చారు. ఈ సందర్భంగా డిసిపి విశాల్ గున్ని మాట్లాడుతూ పరీక్షా కేంద్రంలో ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అనుమతించరాదన్నారు. పరీక్షా కేంద్రాల దగ్గరలో జిరాక్స్ సెంటర్లు, ప్రింటింగ్ సెంటర్లు మూయించాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల పరిసరాల్లో బయట వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులు తిరగకుండా చూడాలని, పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు ఎటువంటి

అసౌకర్యం కలుగకుండా అవసరమైన కనీస వసతులు సమకూర్చాలని సంబంధిత అధికారులకు సూచించారు. పరీక్షలు ప్రశాంత వాతావరణంలో ఎటువంటి విమర్శలకు తావులేకుండా సమర్థవంతంగా నిర్వహించడానికి పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, పరీక్షా సమయంలో ఎటువంటి ట్రాఫిక్ అంతరాయం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అధికారులను, సిబ్బందిని ఆదేశించారు.

జీవిత భీమాపై అవగాహనా కార్యక్రమాలు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: అందరికీ బీమా అన్సూరెన్స్ అందించాలనే లక్ష్యంతో ప్రతి ఒక్కరికీ భీమా సౌకర్యం కల్పించాలనే ఉద్దేశ:తో ఇఫ్కో టోకియో జనరల్ ఇన్సూరెన్స్, టాటా ఎఐఎ లైఫ్ ఇన్సూరెన్స్ వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు కార్యక్రమాల ఇన్‌ఛార్జి ఎస్.కె. ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. తాము నిర్వహించే ఈకార్యక్రమాలకు పలు ప్రయివేట్, ప్రభుత్వ బీమా సంస్థలు మద్దతు ఇస్తున్నాయన్నారు. జీవిత భీమా చేసుకోవడం వలన వ్యక్తికి ఎటువంటి ప్రయోజనాలు అందుతాయో అవగాహన కల్పించడమే దీని ప్రదాన ఉద్దేశమని తెలిపారు. పలు ప్రయివేట్ ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, ఎజెన్సీ సంస్థలు పాల్గొని అవగాహన కల్పిస్తారని తెలిపారు.

నందిగామ సిఐ బదిలీపై చర్చలు

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ సిఐ సతీష్‌కుమార్ ఆకస్మికంగా బదిలీ కావడంపై ఆసక్తికరమైన చర్చలు నడుస్తున్నాయి. గత నాలుగు నెలల క్రితం హనుమాన్ జంక్షన్ సిఐగా పనిచేస్తూ నందిగామ పట్టణ సిఐగా వచ్చారు. అలాగే అంతకు ముందు నందిగామ రూరల్ సిఐగా సుదీర్ఘ కాలంగా పనిచేసి మంచిపేరు సంపాదించుకున్నారు. గుట్కా, తెలంగాణ మద్యం అక్రమ రవాణా, గంజాయి మాఫియాను అణిచి వేయడం వంటి పలు సంచలనమైన కేసులలో చురుకుగా పని చేశారు. ఈ నేపథ్యంలో సాధారణ బదిలీల్లో భాగం హనుమాన్ జంక్షన్‌కు బదిలీ అయ్యారు. ఏడాదికి పైగానే అక్కడ పనిచేసిన సతీష్ ఆకస్మికంగా నందిగామ టౌన్ సిఐగా వచ్చారు. ఇప్పుడు ఏమీ సాధారణ బదిలీలు లేవు. అలాగే ఈ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల సమస్యలు ఏమీ రాలేదు. రాజకీయ కారణాల వల్లే బదిలీ అయ్యారనే చర్చ జరుగుతోంది. స్థానిక ఎమ్మెల్యే సిఫార్సు లేనిదే సతీష్ నందిగామకు రాలేరు. మరి ఎందుకు నాలుగు నెలల కూడా గడవక ముందే సిఐ ఆకస్మికంగా బదిలీ అయ్యారు అనే చర్చ సాగుతోంది. ఎలాంటి అవినీతి ఆరోపణలు, స్థానిక ప్రజాప్రతినిధులతో వ్యతిరేకత లేని సిఐ సతీష్ ఆకస్మికంగా బదిలీపై వెళ్లడంపై ప్రజలు చర్చించుకుంటున్నారు.

చల్లపల్లిలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు

పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-చల్లపల్లి

మండల కేంద్రమైన చల్లపల్లిలో ఫైనాన్స్, అక్రమ వడ్డీ వ్యాపారం దందా జోరుగా సాగుతోంది. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అనుమతులు లేకుండా కొందరు రోజువారీగా ఫైనాన్స్ నిర్వహిస్తూ రూ.లక్షలు గడిస్తున్నారు. వడ్డీ వ్యాపారం చేయాలంటే మనీ ల్యాండరింగ్ అనుమతి తప్పనిసరి. చల్లపల్లి పట్టణంలో చిన్న బడ్డీ కొట్టు మొదలుకుని కాంట్రాక్టర్ల వరకు రోజు వారీ ఫైనాన్స్ వ్యాపారుల వద్ద అప్పులు తీసుకుని కార్యకలాపాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారులు మాత్రం అధిక వడ్డీలకు డబ్బులు ఇస్తూ అందినకాడికి దండుకుంటున్నారు. దుకాణాదారునికి రూ.లక్ష అప్పుగా కావాలంటే రూ.90 వేలిచ్చి ప్రతి రోజూ రూ.1000 చెల్లింపులు చేసేలా ఒప్పందం కుదుర్చుకుంటారు. రోజూ సాయంత్రం సమయంలో వ్యాపారులు దుకాణదారుల వద్దకు వెళ్తూ డబ్బులు వసూలు చేస్తూ కనిపిస్తుంటున్నారు. రోజువారీ ఫైనాన్స్ దందాతో వ్యాపారస్తుల నుంచి రూ.100కు రూ.7 వడ్డీ వసూలు చేస్తున్నారు. దుకాణదారులు, ప్రజల అవసరాలే అదునుగా చేసుకుని అక్రమంగా డైలీ ఫైనాన్స్ వ్యాపారులు దండిగా సంపాదిస్తున్నారు. అక్రమంగా వడ్డీ వ్యాపారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

సిపి లెవెన్స్ క్రికెట్ జట్టు విజయం

గుడివాడ : ఎన్టీఆర్ శత జయంతి వేడుకల్లో భాగంగా గుడివాడ ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి నాకౌట్ క్రికెట్ పోటీల్లో సిపి లెవెన్స్ క్రికెట్ జట్టు విజయం సాధించింది. ఆదివారం జరిగిన ఫైనల్ పోటీల్లో గుడివాడకు చెందిన బాజీ లెవెన్స్ జట్టుపై, సీసీ టీం విజయం సాధించింది. విజేతలకు గుంటూరు రేంజ్ డీఐజీ సునీల్‌కుమార్, విజయవాడ కమిషనర్ కాంతి రానాటాటా, జిల్లా ఎస్పీ జాషువా బహుమతులను అందజేశారు.ప్రజాశక్తి-అవనిగడ్డలిలిలిలిలి కె యు గ గా రిన్‌లిలిలిలిలిలి విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పై ప్రత్యేక శిక్షణలిలిలిలిలిలిలి అవనిగడ్డ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు ఇంగ్లీషు ఉపాధ్యాయులు అప్పికట్ల సీతారాం ఇంగ్లీష్ భాషను సరళతరంగా నేర్చుకోవడానికి కావలసిన గ్రామర్ మెలుకవులు నేర్పించారు ఈ సందర్భంగా విద్యార్థుల చేత కథలు చెప్పడం చదవడం పుస్తక పఠనం డాన్స్ తెలుగు పద్యాలు నేర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు బడే శ్యామల దేవి పాఠకులు పాల్గొనగా గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు

ఇంగ్లీష్ గ్రామర్‌పై ప్రత్యేక శిక్షణ

ప్రజాశక్తి-అవనిగడ్డ

ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో గత కొన్ని రోజుల నుండి నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా ఆదివారం విద్యార్థులకు ఇంగ్లీష్ గ్రామర్ పై ప్రత్యేక శిక్షణ నిర్వహించారు ఇంగ్లీషు ఉపాధ్యాయులు అప్పికట్ల సీతారాం ఇంగ్లీష్ భాషను సరళతరంగా నేర్చుకోవడానికి కావలసిన గ్రామర్ మెలుకవులు నేర్పించారు ఈ సందర్భంగా విద్యార్థుల చేత కథలు చెప్పడం చదవడం పుస్తక పఠనం డాన్స్ తెలుగు పద్యాలు నేర్పించారు ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయురాలు బడే శ్యామల దేవి పాఠకులు పాల్గొనగా గ్రంథాలయ అధికారి జే ప్రభుదాస్ కార్యక్రమాలను పర్యవేక్షించారు

ఆదర్శప్రాయుడు ఎన్టీఆర్ : కొడాలి నాని

గుడివాడ : తెలుగు ప్రజలు మెచ్చిన ప్రపంచ నేత

నందమూరి తారకరామారావు అని గుడివాడ శాసనసభ్యులు కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని) కొనియాడారు. ఎన్టీఆర్ స్టేడియంలోని ఎన్టీఆర్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ ఎన్టీఆర్ పేదల పెన్నిదిగా వర్ణించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎన్టీఆర్ స్టేడియం కమిటీ వైస్ చైర్మన్ పాలేటి చంటి, సంయుక్త కార్యదర్శి పర్వతనేని ఆనంద్, పట్టణ వైసీపీ అధ్యక్షుడు గొర్ల శ్రీను పాల్గొన్నారు.

పెదపారుపూడి మండలంలో

ఉపాధి చట్టం పరిరక్షణకు పోరాటం

ప్రజాశక్తి-యంత్రాంగం

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు జరుగుతున్న కుట్రలనువ్యతిరేకించాలని పలువురు నాయకులు కోరారు. **పెదపారుపూడి :** మండలంలోని ఈదుల మద్దాలి గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు రాణి ఆదివారం పర్యటించారు. ఉపాధి కూలీలతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సోమవారం మచిలీపట్నం కలెక్టర్ ఆఫీసు వద్ద జరిగే సామూహిక రాయబారం కార్యక్రమంలో కార్మికులు అందరూ విధిగా పాల్గొనాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు ఒడుగు గంగాధర్ ప్రసాద్, ఉప్పలపాటి అనూష తదితరులు పాల్గొన్నారు. **చల్లపల్లి :** ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకునేందుకు సోమవారం కలెక్టరేట్ వద్ద జరిగే సామూహిక రాయబారాన్ని జయప్రదం చేయాలని ఉపాధి కూలీలను సిఐటియు మండల కార్యదర్శి మహమ్మద్ కరీముల్లా పిలుపునిచ్చారు. మండల పరిధిలోని యార్లగడ్డ, వెలివోలు, నాదెళ్ల వారి పాలెం, రాముడు పాలెం గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఉపాధి హామీ పథకం కూలి మేస్త్రీలతో మాట్లాడారు. ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నుతోందన్నారు. దానిని తిప్పి కొట్టేందుకు కార్మికులు పోరాటాల్లోకి రావాలని కోరారు.

చల్లపల్లి మండలంలో

ఉంగుటూరులో మట్టి మాఫియా బరితెగింపు

ప్రజాశక్తి-ఉంగుటూరు

ఉంగుటూరు మండలంలో మట్టిమాఫియా రెచ్చిపోతోంది. అనుమతుల్లేకుండా మట్టి తవ్వి విక్రయిస్తూ కొందరు అక్రమార్కులు జేబులు నింపుకుంటున్నారు. రైతుల అవసరాల సాకుతో డ్రెయిన్ల గట్లును కూడా తవ్వేస్తూ మట్టిని తరలించుకు పోతున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఉదాసీనంగా వ్యవహరించడంతో మట్టి మాఫియా ఆగడాలు మితిమీరుతున్నాయి. ఉంగుటూరు మండలంలోని మానికొండలో మట్టి మాఫియా తవ్వేస్తోంది. మట్టిని ట్రాక్టర్లల్లో ఖాళీ స్థలాలు, లేఅవుట్లకు తరలిస్తూ భారీగా మట్టి వ్యాపారం చేస్తూ సొమ్ము చేసుకుంటున్నారు. పగలూ, రాత్రీ తేడా లేకుండా తవ్వకాలు చేపడుతున్నా సంబంధిత అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడకపోవడంపై ప్రజల్లో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అధికారులకు మట్టి మాఫియా నుంచి భారీగా ముడుపులు అందడంతో చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పొలంలో తవ్వడంతో ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. భారీ వర్షాలు, వరదల సమయంలో డ్రెయిన్ల గట్లకు గండి పడే ప్రమాదం ఉంటుందని, పంటలకు నష్టం వాటిల్లుతుందని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మట్టి మాఫియాపై తగిన చర్యలు తీసుకోవాలనీ, మట్టి అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకు అధికారులు తగిన చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గుడ్లవల్లేరులో

నీరు-చెట్టు పెండింగ్ బిల్లులు వచ్చేలా కృషిచేయండి : చంద్రబాబు

ప్రజాశక్తి-గన్నవరం

రాష్ట్రవ్యాప్తంగా గత ప్రభుత్వ హయాంలో జరిగిన నీరు-చెట్టు పథకం కింద ఉన్న పెండింగ్ బిల్లులు పూర్తిస్థాయిలో రాష్ట్రప్రభుత్వం నుంచి వచ్చేలా కృషిచేయాలని సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావుకు టిడిపి జాతీయ అధ్యక్షులు నారా

చంద్రబాబునాయుడు సూచించారు. రాజమహేంద్రవరంలో ఆదివారం జరిగిన మహానాడులో ఆళ్ల గోపాలకృష్ణారావు నీరు-చెట్టు బిల్లులకు జరుగుతున్న కృషిపై వివరించారు. రైతులతోనూ లీగల్ టీంతో సమన్వయం చేసుకొని రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లాల్లో ఇప్పటివరకు రైతులు హైకోర్టులో 7,891 రిట్ పిటీషన్లు వేయగా బిల్లులు చెల్లించకపోవడంతో 5024 మంది రైతులు దిక్కార పిటిషన్లు వేశారన్నారు. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం రూ.726 కోట్ల చెల్లింపులకు జీవోలు ఇచ్చిందనీ, రూ.456 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేసిందన్నారు. ఇంకా రూ.419 కోట్లు రావాల్సివుందని వివరించారు. హైకోర్టు వేసవి సెలవులు అనంతరం జూన్ 13 తర్వాత ఈ బిల్లును కూడా రైతుల ఖాతాల్లో జమ చేయడానికి కృషి చేస్తానని చంద్రబాబు నాయుడుకు వివరించారు. ఆళ్ల గోపాలకృష్ణ చేస్తున్న కృషిని చంద్రబాబు అభినందించారు. ఈకార్యక్రమంలో నీరు-చెట్టు కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కౌలూరి రాజా చంద్రమౌళి,చెన్నుపాటి శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

25 వేలమంది దర్శనం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

మండలంలోని వేమవరం గ్రామంలోని శ్రీ కొండాలమ్మ అమ్మవారి దర్శనానికి ఆదివారం అధిక సంఖ్యలో యాత్రికులు

తరలివచ్చి దర్శనం చేసుకున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు,. 25 వేలమంది అమ్మవారిని దర్శించుకుని అమ్మవారికి పాల పొంగళ్ళు సమర్పించి మొక్కుబడులను తీర్చుకున్నట్లు తెలిపారు. యాత్రికులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా దర్శనం చేసుకోవటానికి ఆలయ అధికారులు, ధర్మకర్తల మండలి చైర్మన్ శేషం వీర వెంకట కృష్ణమూర్తి ఏర్పాట్లు పరిశీలించారు. వేసవి వడగాల్పులను దృష్టిలో ఉంచుకుని యాత్రికులకు మజ్జిగ, మంచినీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు.

విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

వేసవి విజ్ఞాన శిభిరాల ద్వారా విద్యార్థులకు విద్యపై మరింత అవగాహన పెంపొందిస్తున్నామని గ్రంథాలయ అధికారిణి టి.వాణి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా విద్యార్థులకు ఉదయం నుండి సాయంత్రం వరకు సులువైన మార్గాలలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధిస్తున్నట్లు తెలిపారు. అనేక రకాల ఆటలు పోటీలు చిత్రలేఖనం, డెబిట్ తదితర పోటీలు నిర్వహించి బహుమతులు కూడా అందిస్తున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని వారు విద్యలో మరింత అనుభూతి పొందుతున్నట్లు తెలిపారు.

మానసికోల్లాసం, శారీరక దారుఢ్యానికి ఈత దోహదం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: ప్రపంచవ్యాప్తంగా ఎన్నో క్రీడలు ఉన్నప్పటికీ శారీరక, మానసిక ఆరోగ్యం, ఆత్మవిశ్వాసంతో పాటు విస్తతమైన ఉపాధి అవకాశాలు కూడా పొందగలిగే క్రీడల్లో స్విమ్మింగ్‌ది ప్రత్యేక స్థానమని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెల రోజులుగా నిర్వహించిన వేసవి ఈత శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సంవత్సరంలోని అన్ని కాలాల్లో ఒకే శీతోష్ణస్థితి ఉండే కష్ణానది ఎన్టీఆర్ జిల్లాలో ఉండటం గర్వకారణమన్నారు. సాధారణంగా ఏదైనా ఒక క్రీడాంశంలో నైపుణ్యం సాధించిన వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు స్వల్పంగా ఉంటాయన్నారు. ఈతలో ప్రావీణ్యం సాధించిన వారికి నేవీ, వైమానిక దళం, మిలటరీ వంటి రంగాల్లో అపారమైన ఉద్యోగ అవకాశాలు ఉన్నాయన్నారు. సంస్థ నిర్వాహకులకు ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జీవితకాల అధ్యక్షులు గోకరాజు గంగరాజు మాట్లాడుతూ నెల రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణా శిబిరంలో 300 మందికి పైగా చిన్నారులు ఈత కొట్టడంలో సాధించిన నైపుణ్యానికి కారణమైన శిక్షకులను ఆయన అభినందించారు. సంస్థ అధ్యక్షులు వెలగపూడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా తమ సంస్థ ద్వారా వేలాది మంది శిక్షణ పొంది ఉన్నతమైన ఉపాధి అవకాశాలు పొందారని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల నుంచి 15 సంవత్సరాల వయసు గల పిల్లలకు శిక్షణ ఇచ్చేందుకు నిర్వహించిన ఈ శిబిరంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా క్రమశిక్షణతో సాగిందన్నారు. అనంతరం చిన్నారుల శిక్షణలో ముఖ్యపాత్ర పోషించిన శిక్షకులకు, వలంటీర్లకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి మందపాటి లక్ష్మీ నరసరాజు, కోశాధికారి వీసం వెంకట సుబ్బారావు, ఉపాధ్యక్షులు లింగిపల్లి రామకృష్ణ, సంయుక్త కార్యదర్శి ఎం ఓబుల్ రెడ్డి, అప్పలనాయుడు, రామచంద్రరావు, జనార్ధనమూర్తి, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

మెమొంటోలు అందజేస్తున్న కలెక్టర్ డిల్లీరావు, ఆక్వా డెవిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గోకరాజు గంగరాజు

'గ్రీన్'లో ముగిసిన వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: పోరంకిలోని గ్రీన్ స్కూల్‌లో గత నెల రోజులుగా జరుగుతున్న సమ్మర్ క్యాంపు ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్రైట్ చిల్డ్రన్స్ హాస్పటల్ వైద్యులు డాక్టర్ రేకపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు సమ్మర్ క్యాంపులు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. విద్యార్థులకు ఆట పాటలతో పాటు విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహించారని ఈసందర్భంగా స్కూల్ యాజమాన్యాన్ని అభినందించారు. రవీంద్రభారతి స్కూల్స్ చైర్మన్ వీరమాచనేని వంశీకృష్ణ మాట్లాడుతూ తమ విద్యా సంస్థల్లో విద్యను అందించడంతో పాటు విద్యార్థులకు విజ్ఞానాన్ని పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. తమ పాఠశాల విద్యార్థులతో పాటు ఇతర పాఠశాలల విద్యార్థులు కూడా ఈసమ్మర్ క్యాంపులో పాల్గొన్నారని తెలిపారు. ఈక్యాంపులో చిన్నాలలకు ఆటలు, పాటలు, వివిధ క్రీడాంశాలలో నైపుణ్యాన్ని పెంపొందించే విధంగా నిపుణులైన కోచ్‌ల పర్యవేక్షణలో శిక్షణ అందించినట్లు తెలిపారు. గ్రీన్ స్కూల్‌లో ఉన్నటువంటి ఆహ్లాదకరమైన వాతావరణం వల్ల మంచి ఆరోగ్యంతో పాటు అన్నింటిలోనూ పిల్లలు ఉత్సాహంగా ముందుండి విజయాలు సాధిస్తారన్నారు. ఈసందర్భంగా సమ్మర్ క్యాంపులో నేర్చుకున్న అంశాలను విద్యార్థులు వారి తల్లిదండ్రుల ముందు ప్రదర్శనగా ఏర్పాటుచేసి ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమంలో స్కూల్ అకడమిక్ డైరెక్టర్ శాంతి, ప్రిన్సిపాల్ మోపర్తి సుస్మిత పలువురు అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కాలువల్లో నీరు నిలవకుండా చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-విజయవాడ

విజయవాడ నగరం మధ్యలో ప్రవహిస్తున్న బందరు, ఏలూరు, రైవస్ కాలువల్లో నీటి ప్రవాహానికి అడ్డుగా ఉన్న మట్టి, వ్యర్థాలను తొలగించి నీటి ప్రవాహం సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. నగరంలో జరుగుతున్న యూపీఎస్సీ పరీక్షా కేంద్రాల తనిఖీలు నిర్వహించి తిరిగి వస్తున్న సమయంలో దుర్గ అగ్రహారం సమీపంలోని కొత్త వంతెన వద్ద ఆయన రైవస్ కాలువలో నీరు నిలిచిపోవడాన్ని పరిశీలించారు. వెంటనే సమీపంలోని వార్డు సచివాలయం వద్దకు వచ్చి అక్కడ ఉన్న అధికారులతో ఈ అంశంపై మాట్లాడారు. ఇలా కాలువల్లో నీరు నిలిచిపోవడం వల్ల అంటు వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉందన్నారు. ఈ కాలువతో సహా నగరంలోని బందరు, ఏలూరు కాల్వలో కూడా ఇటువంటి పరిస్థితి తలెత్తకుండా తక్షణమే చర్యలు తీసుకోవాలని చెప్పారు. కొన్ని ప్రాంతాలలో కాల్వ గట్ల వెంబడి ఏర్పాటు చేసిన పార్కులలో కూడా ఆహ్లాదకర వాతావరణం ఉండేలా పరిసర ప్రాంతాలలో నీరు నిలిచిన చోట దోమల నిరోధానికి ఉపయోగించే ద్రావణాన్ని స్ప్రే చేయాలని చెప్పారు. ప్రధానంగా కాలువలో నీరు నిలవడం వల్ల నగర పౌరులు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. అటువంటి పరిస్థితి తలెత్తకుండా వేగంగా పనులు పూర్తి చేయాలన్నారు.

సివిల్స్‌లో కష్టంగా జనరల్ స్టడీస్

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఆదివారం జరిగిన 2023 యూపీఎస్సీ సివిల్స్ పరీక్షలో జనరల్ స్టడీస్ పేపర్ క్రిందటి సంవత్సరాల కన్నా కష్టంగా వుందని శరత్ చంద్ర ఐ ఎ ఎస్ అకాడెమీ ఛైర్మన్ శరత్ చంద్ర తోట ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్విరాన్మెంట్ సబ్జెక్ట్ నుంచి పర్సనల్ ప్రశ్నలు వచ్చాయని అన్నారు. పుస్తకాల్లో చదివేవి కాకుండా న్యూస్ పేపర్‌లో లేదా టీవీలో చూసి వ్రాసే విధముగా జంతువుల బిహేవియర్ శైలి మీద అడగబడ్డాయని తెలిపారు.. న్యూస్ పేపర్ కచ్చితంగా చదివి తే మాత్రమే ఆన్సర్ చేయగలిగే ప్రశ్నలు ఎక్కువగా ఉన్నాయని అన్నారు.. హిస్టరీలో ఏన్షియంట్ నుంచి ఎక్కువ ప్రశ్నలు, సైన్స్ అండ్ టెక్నాలజీలో ఫిజిక్స్ నుంచి ఎక్కువ ప్రశ్నలు, ఎకానమీలో కాన్సెప్చువల్‌గా, పాలిటీలో ఫండమెంటల్ మీద, జాగ్రఫీలో ఇంపార్టెంట్ ప్లేసెస్ పై ప్రశ్నలు వచ్చాయని తెలిపారు. ఎలిమినేషన్ మెథడ్స్ వాడే విధముగా ప్రశ్నలు లేవు అని అన్నారు.. పేపర్-2 గత సంవత్సరాల కన్నా ఈజీగా రావడం వల్ల తెలుగు మీడియం స్టూడెంట్స్ క్వాలిఫై అవ్వగలరనీ అభిప్రాయం వ్యక్తం చేశారు.. కానీ పేపర్ వన్ కట్ ఆఫ్ మాత్రం కిందటి సంవత్సరం కన్నా పది మార్కులు తక్కువే ఉంటుందని అన్నారు.

అనాథ పిల్లల సేవలో 'హరివిల్లు'

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: హరివిల్లు ఫౌండేషన్ స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్‌కెసివి ఛారిటబుల్ ట్రస్ట్ నందు అనాథ పిల్లలకు శరణాలయంలో అక్కడి పిల్లలకు నిత్యావసరాలను అందజేసినట్లు ఫౌండేషన్ అధ్యక్షులు ఎం. శశికాంత్ తెలిపారు. ఆదివారం ఉదయం నగరంలోని ట్రస్ట్ నందు జరిగిన కార్యక్రమంలో అందజేసినట్లు తెలిపారు. బాత్ సోప్స్, డిటర్జెంట్ సోప్స్, సర్ఫ్ ప్యాకెట్స్, పేస్టులు, హెయిర్ ఆయిల్ బాటిల్స్, వారి వంటశాలలో నిత్యావసరమైన రెండు గ్రైండర్లను అందించినట్లు చెప్పారు. ఫౌండేషన్ స్థాపించి మూడు సంవత్సరాలు పూర్తయిందని, ప్రతి సంవత్సరం తమ ఫౌండేషన్ వార్షికోత్సవాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతోనే జరుపుకుంటామని అన్నారు. ఈ సంవత్సరం ఇక్కడి పిల్లలతో కలిసి జరుపుకోవడం ఆనందంగా ఉందని తెలియజేసారు. ఫౌండేషన్ స్థాపకులు మరియు ప్రధాన కార్యదర్శి డాక్టర్ శరత్‌కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా తమ ఫౌండేషన్ తరపున వద్దాశ్రమాలలో, రోడ్లపై జీవనం సాగించే నిరాశ్రయులకు భోజన వితరణ, సేకరించిన దుస్తుల పంపిణి వంటి కార్యక్రమాలే కాక సమాజంలో పేదవారికి స్పెషాలిటీ డాక్టర్లచే ఉచిత వైద్య సేవలు అందజేసే కార్యక్రమాలు, పుస్తక సేవ వంటి సామాజిక సేవాకార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు.ఇటువంటి సేవాకార్యక్రమాలు చేయటానికి మేము సైతం అంటూ ఈ ఫౌండేషన్ ని నడిపిస్తున్న సభ్యులందరికీ ఈ సందర్భంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఉపాధ్యక్షులు ఎస్.కె.మొహమ్మద్ రఫీ, కోశాధికారి ఎం.రవి కుమార్, జాయింట్ సెక్రటరీ యు.కనకారావు, ఎం.బాలసూర్యనారాయణ, కె.రాజు, అప్పలరాజు పాల్గొన్నారు.

సింగ్‌నగర్ రైల్వేట్రాక్‌పై ఫ్లైఓవర్ నిర్మించాలి : సిపిఎం

ప్రజాశక్తి-సింగ్‌నగర్

అజిత్ సింగ్‌నగర్ రైల్వే ట్రాక్‌పై రెండో ఫ్లైఓవర్ బ్రిడ్జి నిర్మించాలని, వాంబే కాలనీ అండర్ బ్రిడ్జి పనులు చేపట్టాలని, నిలిచిపోయిన గుణదల, మధురానగర్ బ్రిడ్జిల నిర్మాణాలు పూర్తి చేయాలని, ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి ప్రత్యామ్నాయాలు చేపట్టాలని కోరుతూ సింగ్‌నగర్ డాబా కొట్ల సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో ఆదివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్ మాట్లాడుతూ విజయవాడ నగరావృద్ధిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గాలికి వదిలేశాయన్నారు. సాధారణ ప్రజలను పీడించి పన్నులు, పెనాల్టీలు, ఫైన్లు వసూలు చేస్తున్నారని విమర్శించారు. మౌలిక సదుపాయాల కల్పన విషయంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయన్నారు. గత 25 ఏళ్లుగా అజిత్ సింగ్ నగర్ రెండో ఫ్లైఓవర్ బ్రిడ్జికి కనీసం ప్రణాళిక రూపొందించలేదన్నారు. సింగ్‌నగర్ అండర్ పాస్ రిపేర్లతో మూతపడటం, రాజరాజేశ్వరిపేట అండర్ పాస్ రహదారి దెబ్బతినటం, వాంబే కాలనీ అండర్ బ్రిడ్జి చేపట్టకపోవడంతో జనజీవనం స్తంభిస్తోందన్నారు. గుణదల ఫ్లైఓవర్ బ్రిడ్జి పనులు ప్రారంభించి 13 ఏళ్లయినా నిర్మాణం ముందుకు సాగడంలేదని విమర్శించారు. మధురానగర్ బ్రిడ్జి మొండిగోడలతో మిగిలిందన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలు సకాలంలో తమ విధులకు వెళ్లలేక, ట్రాఫిక్ నిలిచిపోవడంతో సమస్యలతో సతమతమవుతున్నారని చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే సిపిఎం, ప్రతిపక్షాలపై నిందలు వేయడంలో మునిగితేలుతున్నారు తప్ప నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టడంలేదన్నారు. తొమ్మిదేళ్ల శాసనసభ్యుడిగా ఉన్నా బ్రిడ్జిల నిర్మాణంపై బాధ్యత తీసుకోకపోగా, ఉద్యమకారులపై విమర్శలు చేయడం తగదన్నారు. అజిత్ సింగ్ నగర్, పాయకాపురం ప్రాంతానికి కృష్ణానది మంచినీరు వామపక్షాల హయాంలోనే అందించినట్లు చెప్పారు. 133 చదరపు గజాల ప్లాట్లకు నామమాత్రపు ధరతో రిజిస్ట్రేషన్‌తో ఉన్న పట్టాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. దశాబ్దాల పాటు అధికారంలో వున్న పాలకులు సింగనగర్, పాయికాపురం ప్రాంతానికి చేసింది ఏమీ లేదన్నారు. ఇప్పటికైనా ఆత్మ విమర్శ చేసుకొని రాబోయే కొద్ది నెలల్లోనైనా అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. రాబోయే పది రోజుల్లో అజిత్ సింగ్‌నగర్ రెండో ఫ్లైఓవర్ బ్రిడ్జి, ఇతర ఫ్లైఓవర్లు, రైల్వే అండర్ బ్రిడ్జిల నిర్మాణంపై స్పష్టమైన ప్రకటన చేయకపోతే ఆందోళనను ఉధృతం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కె.శ్రీదేవి, బి.రమణరావు, కె.దుర్గారావు, టి.ప్రవీణ్, సిహెచ్.శ్రీనివాస్, ఎస్.కె.పీర్ సాహెబ్, పి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

సింగ్‌నగర్ డాబా కొట్ల సెంటర్లో ధర్నా చేస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.